# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 35 | బుధవారం 05-02-2025 | పేజీలు : 12 | వెల-6


## బీసీలపై వైసీపీ కత్తి!



గీత కార్మికులకు మద్యం షాపులు దక్కకుండా

హైకోర్టులో పిటిషన్ల వరద

పిటిషనర్లలో ఎక్కువ మంది వైసీపీ అనుకూలురే!

మాజీ ప్రభుత్వ న్యాయవాదులతో

వేయించారంటున్న టీడీపీ

అమరావతి బ్యూరో పల్లె వెలుగు

మాజీ స్టాండింగ్ కౌన్సిళ్లు కూడా

జగన్ స్థానిక సంస్థల్లో బీసీ కోటాను 24

శాతానికి తగ్గించారంటున్న నేతలు

ఆయన మద్యం పాలసీతో 4 వేల కల్లుదుకాణాలు

మూతపడ్డాయని వెల్లడి

బీసీలపై వైసీపీ ద్వేషానికి ఇవే

నిదర్శనమంటూ ధ్వజం

వివరాలు 2లో

## 'జగనన్న భూ రక్ష' కాదు.. రైతులపై కక్ష



# జగన్ చేసిన భూ గాయాలు

తప్పుల తడకగా సాగిన భూముల రీ సర్వే

వందేళ్ల తర్వాత సర్వే అంటూ వివాదాల ఉచ్చు

విస్తీర?ం, హద్దులు, సర్వే నంబర్లు తలకిందులు

అడ్డగోలుగా రికార్డుల తయారీ

సరిదిద్దుకోవడానికి రైతుల పాట్లు

బాధితులను వేధిస్తున్న కొందరు సిబ్బంది

రికార్డులు సరిచేయడానికి కాసులు డిమాండ్

పరిష్కారం చూపని అప్పీళ్ల వ్యవస్థ

దిద్దుబాటు చర్యలకు వెల్లువలా వినతులు

2లో

అమరావతి బ్యూరో పల్లె వెలుగు

ఇది జగన్ సర్కారు చేసిన 'భూగాయం!' దీనిని మాన్పేందుకు కూటమి సర్కారు నానా తంటాలు పడుతోంది. వేలకొద్దీ వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించడం ఎలాగో తెలియక తల పట్టుకుంటోంది. కొన్నిచోట్ల అసలు యజమానులను మార్చేశారు. ఇంకొన్ని చోట్ల సర్వే నంబర్లను ఎత్తేశారు. మరికొన్ని చోట్ల విస్తీర?ం తగ్గించేశారు. ఇదీ వైఎస్ జగన్ హయాంలో జరిగిన తంతు! తప్పులు చేసింది రెవెన్యూ సిబ్బంది! శిక్ష అనుభవిస్తున్నది.. రైతులు! సమస్య పరిష్కరించాల్సిన సర్వే, రెవెన్యూ శాఖలు ఏడు నెలలు గడిచినా మీనమేషాలు లెక్కిస్తున్నాయి. 6,880 గ్రామాల్లో సభలు నిర్వహించగా, 2.80 లక్షల ఫిర్యాదులు రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

## భూమినే మాయం చేశారు

ఈ రైతు పేరు లక్కిరెడ్డి రాఘవరెడ్డి. కడప జిల్లా పాయలకుంట్ల గ్రామానికి చెందిన రాఘవరెడ్డికి వేమకుంట రెవెన్యూ.. సర్వే నంబరు 82/3, 4,6లలో 4.44 ఎకరాల భూమి ఉంది. 20 ఏళ్ల నుంచి ఆయన సాగు చేసుకుంటున్నారు. ఆయన పేరిట పట్టాదారు పాసు పుస్తకాలు, అడంగళ్, 1బీలు ఆన్‌లైన్‌లో నమోదై ఉన్నాయి. రీసర్వేలో 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ఆయన భూమిని ఆన్‌లైన్ నుంచి తొలగించారు. ఆ భూమిని బంజరుగా మార్చారు. సర్వే మా కొంప ముంచిందని రాఘవరెడ్డి వాపోతున్నారు. తప్పును సరి చేయాలని అధికారుల ద ృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## సీఎం చంద్రబాబుకు తిరుగులేదు...

ఇటీవల మాడుగుల నాగఫణిశర్మకు

పద్మశ్రీ పురస్కారం

నేడు సచివాలయంలో చంద్రబాబును


కలిసిన నాగఫణిశర్మ

చంద్రబాబుకు ఆశీర్వచనాలు

పలికిన అవధాని

2లో





# అమరావతి పై అదే విషం!

మళ్లీ ప్రపంచ బ్యాంకుకు ఫిర్యాదులు

రుణ మంజూరులో సరైన విధానం

పాటించలేదని తాజాగా ఆరోపణలు

విచారణ చేపట్టిన ఇన్‌స్పెక్షన్ ప్యానెల్

అన్నీ వివరిస్తున్న టెండర్ల పర్యవేక్షక కమిటీ

అప్పులు పుట్టకుండా 4 నెలలుగా

సైంధవుల దుష్ట పన్నాగాలు

వైసీపీ నాయకులే ఇదంతా చేస్తున్నారని

ప్రభుత్వం గుర్రు!

మళ్లీ ప్రపంచ బ్యాంకుకు ఫిర్యాదులు

రాజధాని అమరావతిపై విద్వేషం, విషం చిమ్మడం కొనసాగుతున్నాయి. అమరావతి అభివ ృద్ధికి ప్రపంచబ్యాంకు రుణం రాకుండా సైంధవులు కొందరు దుష్ట పన్నాగాలు పన్నుతున్నారు. రాజధాని నిర్మాణం తొలిదశకు ప్రపంచబ్యాంకు, ఆసియా అభివ ృద్ధి బ్యాంకు (ఏడీబీ) కలిసి రూ.15,500 కోట్లు రుణమిచ్చేందుకు అంగీకరించాయి. ఇందులో ప్రపంచ బ్యాంకు వాటా రూ.6,800 కోట్లు. తొలి వాయిదా ని?ధుల విడుదలకు సర్వం సిద్ధం కావడంతో సీఆర్‌డీఏ పలు పనులకు టెండర్లు కూడా పిలిచింది. ఈ దశలో రాజధాని పనులకు రుణం మంజూరుకు సరైన విధానం అవలంబించలేదంటూ తాజాగా ప్రపంచ బ్యాంకు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. వీటిపై ఆ బ్యాంకు ఇన్‌స్పెక్షన్ టీమ్ ప్యానెల్ పరిశీలన ప్రారంభించింది. దీనివల్లే బ్యాలెన్స్ టెండర్లను పిలవడంలో కొంత జాప్యం నడుస్తోంది. దీనికి తోడు శాసన మండలి ఎన్నికల కోడ్ కూడా అమల్లోకి రావడంతో.. టెండర్ల అంశాన్ని సీఆర్‌డీఏ ఎన్నికల సంఘం (ఈసీ)ద ృష్టికి తీసుకెళ్లింది.

-మిగతా2లో



# బీసీలకు 42శాతం సీట్లు

హైదరాబాద్, బ్యూరో నందిపత్రిక

రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరఫున 42 శాతం సీట్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. ఒకవేళ చట్టపరంగా అంత శాతం రిజర్వేషన్లు కల్పించలేని పరిస్థితి ఏర్పడితే.. తమ పార్టీ మాత్రం 42 శాతం సీట్లు ఇస్తుందని స్పష్టం చేశారు. తమ పార్టీలాగే బీఆర్ఎస్, బీజేపీ కూడా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయా? అని సవాల్ చేశారు.

-మిగతా2లో

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఇస్తాం

చట్టపరంగా అవకాశం లేకపోయినా మేము సిద్ధం

బీఆర్ఎస్, బీజేపీ 42 శాతం ఇచ్చేందుకు సిద్ధమా?

బీఆర్ఎస్ సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీలు 51 శాతమే

మా సర్వే ప్రకారం 56.33 శాతం ఉన్నారు

వారి సర్వేలో ఓసీలు 21%, మా సర్వేలో 15.79%

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు వివరాలు ఇవ్వలేదు

సర్వేలో పాల్గొనని సభ్యులకు మాట్లాడే అర్హతలేదు

మేము చేసిన సర్వేనే అధికారిక డాక్యుమెంట్

ఒక్క కుటుంబం కోసమే నాటి 'సమగ్ర కుటుంబ సర్వే'

అది ఒక ఫాల్తు రిపోర్ట్.. అందులో చెప్పినన్ని

ఎస్సీ కులాలుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తా

శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

కులగణను ఏకగ్రీవంగా ఆమోదించిన సభ

ఎస్సీ వర్గీకరణ అమల్లో దేశంలో మేమే ముందు

సుప్రీంకోర్టు తీర్పునాడే మాటిచ్చాం.. నిలబెట్టుకున్నాం

రాజకీయ జీవితంలో ఆత్మసంత ృప్తినిచ్చిన రోజు ఇది

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

ఫిబ్రవరి 5న ఢిల్లీ

అసెంబ్లీ ఎన్నికలు

మొత్తం 70 స్థానాలకు

ఒకే విడతలో పోలింగ్

ఫిబ్రవరి 8న ఓట్ల

లెక్కింపు




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం నాడు జరగనున్నాయి. అందుకు ఏర్పాట్లన్నీ పూర్త య్యాయి. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి

-మిగతా2లో

## జగన్ చేసిన భూ గాయాలు

వందేళ్ల తర్వాత రీ సర్వే చేస్తున్నామని గొప్పగా చెప్పారు! వివాదాలన్నీ మటుమాయమవుతాయని ఊదరించారు! 'జగనన్న భూ రక్ష' అంటూ హడావుడి చేశారు. చివరికి అది భూరక్ష కాదు... రైతులపై కక్ష అని తేలిపోయింది. హేతుబద్ధత, శాస్త్రీయత లేకుండా చేసిన భూముల సర్వేతో రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల రైతుల భూముల సరిహద్దులు, సర్వేనంబర్లు తలకిందులయ్యాయి. వాటిని పరిష్కరించేందుకు మండల స్థాయిలో అప్పీళ్ల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని జగన్ సర్కారు గొప్పలు చెప్పినా ఆచరణలో ఫలితమివ్వలేదు. తను దిగిపోయేనాటికి రీ సర్వే పూర్తి కావాలని నాడు జగన్ ఒత్తిడి తెచ్చారు. దీనిపై ఫిర్యాదులు పెండింగ్లో ఉండకూడదని ఆంక్షలు పెట్టారు. అయితే, ఆయనది హడావుడిగానే మిగిలిపోయింది. సమస్యలేవీ పరిష్కరించలేకపోయారు. ఆ సమస్యలే రైతులను అప్పటినుంచీ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

**ఉన్నది చెడగొట్టి...** తెలుగుదేశం ప్రభుత్వం 2019కి ముందు రాష్ట్రంలోని భూములకు యూనిక్ ఐడీ ఇవ్వాలని భావించింది. అంటే, భూమి అక్షాంశాలు, రేఖాంశాలను నిర్దిష్టంగా తెలిపేలా ఓ నంబర్ ఇవ్వాలనుకున్నారు. దానికి భూధార్ అని పేరుపెట్టారు. ఇందుకోసం కేంద్రంతో మాట్లాడి ప్రాజెక్టును మంజూరు చేయించారు. రిటైర్డ్ ఐఏఎస్ సత్యనారాయణ నేత ృత్వంలో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని అనుకున్నారు. ఎన్నికల తర్వాత జగన్ సర్కారు వచ్చి భూధార్ను అటకెక్కించారు. రాష్ట్రంలో ఉన్న భూముల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని రైతులకు కొత్త ఆశలు కల్పించి 2020 డిసెంబరులో పైలెట్ ప్రాజెక్టును అప్పటి వైసీపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఉమ్మడి కృష్ణా? జిల్లా జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడులో కరోనాకాలంలో చేసిన పైలెట్ ప్రాజెక్టు విఫలమయింది. 1600 ఎకరాల భూమి ఉన్న ఈ గ్రామంలోనే రీ సర్వేసరిగ్గా చేయలేకపోయారు. విమర్శలను సానుకూలంగా స్వీకరించి సమస్యలను పరిష్కరించే అలవాటులేని జగన్, మొండిగా రాష్ట్రం అంతా రీ సర్వేచేయాలని, అందులోనూ మూడేళ్లలోనే పూర్తిచేయాలని ఆదేశించారు. రీ సర్వేచేయడం తప్పుకాదు. కానీ, దాన్ని ఆగమేఘాలమీద, తక్కువ సమయంలో పూర్తిచేయాలని టార్గెట్ విధించడమే తప్పు. దీంతో సర్కారు ఒత్తిడి భరించలేక సర్వే ఆఫ్ ఇండియా (ఎస్ఓఐ) కూడా రీ సర్వేనుంచి పక్కకు తప్పుకొంది. అయినా సర్వే అధికారులపై ఎనలేని ఒత్తిడి తీసుకొచ్చి హడావుడిగా ఎనిమిది వేల గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయించారు. సర్కారు ఒత్తిడి భరించలేక సర్వే, రెవెన్యూ అధికారులు రీ సర్వే మాన్యువల్ను పాటించలేదు.

**రూల్స్ ఇలా.. చేసింది అలా..** సర్వే-సరిహద్దుల చట్టం ప్రకారం రైతులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలోనే భూములు కొలవాలి. ఆ తర్వాత సర్వే నివేదికపై వారి ఆమోదం తీసుకోవాలి. అభ్యంతరాలు వస్తే సావధానంగా పరిష్కరించాలి. చివరిగా గ్రామంలో సర్వే పూర్తయినట్లుగా ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వాలి. అయితే, జగన్ సర్కారు తొందరపాటు చర్యలు, ఒత్తిళ్లతో అధికారులు ఈ ప్రొసీజర్ అమలు చేయలేకపోయారు. నేలవిడిచి సాము చేశారు. చెట్లకింద కూర్చొని రికార్డులు తయారుచేశారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. డ్రోన్ సర్వేలు ఫలితమివ్వలేదు. అయినా రైతులకు నోటీసులు ఇచ్చి సర్వే చేసినట్లుగా తప్పుడు నివేదికలు పుట్టించారు. ఆ తర్వాత జగన్, ఆయన తండ్రి రాజశేఖరరెడ్డి ఫొటోలతో హడావుడి రీ సర్వే రికార్డులు ముద్రించారు. రైతులకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. వాటిని చూసిన రైతులు గగ్గోలు పెట్టారు. తమ భూమిని తగ్గించారని, సరిహద్దులు మార్చేశారని రైతులు ఆందోళనకు గురయ్యారు. మండలాల్లో ఏర్పాటు చేసిన అప్పీల్స్ వ్యవస్థ రైతుల పిటిషన్ల పరిష్కారాన్ని మిథ్యగా మార్చేసింది. పిటిషన్లు కన్నెత్తి చూడకుండానే పరిష్కరించినట్లుగా సెటిల్ చేశారు. దీంతో రైతుల్లో మరింత ఆగ్రహావేశాలు పెరిగిపోయాయి. దాని ఫలితం ఎన్నికల్లో జగన్ బాగా చవిచూశారు.

**పరిష్కారమైతే ఇన్ని ఫిర్యాదులెలా?** 1.90 లక్షల ఫిర్యాదులు పరిష్కరించామని రెవెన్యూశాఖ చెబుతోంది. కానీ ఆ లెక్క తప్పు అని రెవెన్యూ సదస్సుకు వచ్చిన పిటిషన్లు చెబుతున్నాయి. రీ సర్వే అనంతరం వచ్చిన సమస్యలను పరిష్కరించలేదని రైతులు రెవెన్యూ సదస్సుల్లో తిరిగి ఫిర్యాదులు చేశారు. ఇప్పుడు ఈ సమస్యలే ఇటు రైతులకు, అటు సర్కారుకు పెద్ద సవాల్గా మారాయి. న్యాయమైన పరిష్కారం చూపించకపోతే అది మరో సమస్యకు దారితీసే ప్రమాదం ఉందని రెవెన్యూ నిపుణులు, సీనియర్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**రెవెన్యూ స ృష్టించిన చిక్కులెన్నో...** సర్వే సరిహద్దుల చట్టం ప్రకారం రైతులకు లిఖితపూర్వక నోటీసులు ఇచ్చి, ఆ తర్వాత వారి సమక్షంలోనే భూములు కొలవాలి. ఆ తర్వాత జరిగిన సర్వేను రైతు ఆమోదించాలి. కొలవడానికి ముందు, ఆ తర్వాత రైతుల సంతకాలు తీసుకోవాలి. కానీ రీ సర్వేలో అలా జరగలేదు. రైతుల ప్రమేయం లేకుండానే రీ సర్వే చేసినట్లుగా అడ్డగోలుగా రికార్డులు తయారుచేశారు. కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలను ఉద్దేశపూర్వకంగా స ృష్టించారు. తమ భూమి విస్తీర్ణం తగ్గించారని, పక్క రైతు ఖాతాలో కలిపారని రైతులు ఫిర్యాదు చేస్తే ఇప్పుడు తామేం చేయలేమంటూ అధికారులు చేతులెత్తేస్తున్నారు. తాము చేసిన తప్పులను సరిదిద్దడానికి కూడా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. రీ సర్వే పేరిట రెవెన్యూ, సర్వే అధికారులు తప్పులు చేసి వాటిని రైతులు భరించాలనడం తీవ్రమైన అంశం. ఈ సమస్యపై ప్రభుత్వం కఠినంగా స్పందించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

**పరిష్కారం ఎలా?** ఈ సమస్యకు తిరిగి ఆ రైతు సమక్షంలో భూములు సర్వేచేసి పరిష్కరించడం లేదా పాత రికార్డునే పునరుద్ధరించడమే ప్రభుత్వం ముందున్న మార్గాలని అధికారవర్గాలు చెబుతున్నాయి. పాత రీ సర్వే సమస్యలు పరిష్కారం కాకముందే కూటమి సర్కారు కొత్తగా 600 పైచిలుకు గ్రామాల్లో కొత్తగా మరోసారి రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించింది. పాత సమస్యలను పరిష్కరించాకే కొత్త ప్రాజెక్టులు అమలు చేయాలన్న సూచనలు ఉన్నాయి.

**భూమి విస్తీర?ం తగ్గించారు** కాకినాడ జిల్లా గొల్లప్రోలు పట్టణానికి చెందిన కొశిరెడ్డి రాజుకు సర్వే నంబర్లు 735/1, 735/2లో 2.13 ఎకరాల భూమి ఉంది. రీసర్వేలో మాత్రం 1.49 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు చూపించారు. దీన్ని సరిచేయాలని రెండున్నరేళ్లుగా ఇప్పటికి పదికి పైగా ఫిర్యాదులు ఇచ్చారు. ఇప్పటివరకూ దానిపై పరిశీలన జరగలేదు. సర్వే నంబరు 643/1లో 30 సెంట్లు మాత్రమే భూమి ఉంటే, ఇతరులతో కలిపి జాయింట్ ఎల్పీఎం కింద 1.89 ఎకరాలు ఉన్నట్లు చూపించారు. తనకు ప్రత్యేకంగా ఎల్పీఎం కేటాయించి తన భూమి విస్తీరా?న్ని ప్రత్యేకంగా నమోదు చేయాలని కోరినా ఇప్పటివరకూ చేయలేదు.

**ఎందుకు తగ్గిందంటే చెప్పట్లేదు** పశ్చిమగోదావరి జిల్లా యండగండికి చెందిన పీవీఎస్ గోపాలక ృష?ంరాజుకు గ్రామంలో 10.20 ఎకరాల భూమి ఉంది. ఆ భూమి 500, 501 సర్వే నంబర్లలో విస్తరించి ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రీసర్వే నిర్వహించారు. రెండు సర్వే నంబర్లలోనూ 39 సెంట్లు తక్కువగా వచ్చింది. అలాగే గోపాలక ృష?ంరాజు తల్లి పుల్లాయమ్మ పేరుతో 75 సర్వే నంబర్లో ఐదెకరాలుంటే, రీ సర్వేలో 20 సెంట్లు తగ్గిందని చెప్పారు. దాని సరిహద్దులో ఉన్న భూమిలో 22 సెంట్లు ఎక్కువగా ఉందని తేల్చారు. ఇలా గోపాలక ృష?ంరాజు కుటుంబం రీ సర్వేలో 59 సెంట్లు కోల్పోయింది. అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోయింది. ఎందుకు తగ్గిందో చెప్పలేకపోతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇటువంటి ఉదంతాలు కోకొల్లలు.

**ఫిర్యాదులు ఇవ్వడమేగానీ...** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండలం నాగులపాడు గ్రామంలో కాపు లక్ష్మి అనే మహిళా రైతు వైసీపీ ప్రభుత్వ హయాంలో సర్వే నంబరు 6/3లోని 940 ఖాతా నంబరులో 90 సెంట్లు భూమిని పసుపులేటి అంజయ్య వద్ద కొనుగోలు చేశారు. తొలుత 'మీ భూమి పోర్టల్'లో సుబ్బారావు పేరు నమోదైంది. భూముల రీసర్వే అనంతరం మళ్లీ పాత ఖాతాదారు అయిన అంజయ్య పేరు మీద 1.05 ఎకరాల భూమిని అధికారులు ఎక్కించారు. దీనిని మార్పు చేయాలని సుబ్బారావు అప్పటి నుంచీ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం కాలేదు. ఇటీవల కూటమి ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆన్లైన్లో తన పేరు ఎక్కించాలని మరోసారి ఫిర్యాదు చేశారు.

**వేరే పేర్లు వచ్చి చేరాయి** రీసర్వేలో తప్పులు దొర్లడంతో విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రైతులు ఆందోళన చెందుతున్నారు. తునివలస, నర్సాపురం, బుడ్డివలస, రేవిడి, మద్ది గ్రామాల్లో చాలా తప్పులు దొర్లాయని అంటున్నారు. రెవెన్యూ అధికారులు నిర్వహించిన గ్రామ సదస్సుల్లో వందల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయి. మద్ది గ్రామంలో కాళ్ల అప్పలసూరి భూములకు సంబంధించి రీసర్వే జరగ్గా, అతని పాస్ పుస్తకంలో సర్వే నంబరు 37/9, సర్వే నంబరు 57/4లో కలిపి 26 సెంట్లు నమోదు కాలేదు. సర్వే నంబరు 57/13, 14లో 35 సెంట్లకుగాను 32 సెంట్లు నమోదు చేశారు. మిగిలిన 3 సెంట్లు అతని రికార్డుల్లో లేదు. ఇదే గ్రామంలో వై.లక్ష్మికి సర్వే నంబరు 38/10లో 22 సెంట్లు ఉండగా, 19 సెంట్లు నమోదైంది.

**రీ సర్వే తప్పులపై నేడు సమీక్ష** జగన్ ప్రభుత్వంలో జరిగిన భూముల రీ సర్వేలో వచ్చిన తప్పులపై లక్షల ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. వాటి పరిష్కారంకోసం మండలస్థాయిలో అప్పీళ్ల వ్యవస్థ ఏర్పాటుచేసినా అది సమస్యలకు పరిష్కారం చూపలేదు. దీంతో రీ సర్వే తప్పులు రైతులను కలవరానికి గురిచేస్తున్నాయి. ఈ సమస్యపై కూటమి ప్రభుత్వం ద ృష్టి సారించింది. జగన్ జమానాలో మండలస్థాయి రీ సర్వే అప్పీళ్ల అధికారులు ఏం చేశారు? ఏం చేయలేకపోయారన్న అంశాలపై సమీక్ష చేయనుంది. బుధవారం అమరావతి పరిధిలో అప్పీల్ అధికారులతో కీలక సమావేశం నిర్వహించ బోతున్నారు. 600 మండలాల డీటీలు హాజరుకానున్నారు. అదనపు సీసీఎల్ఏ, సర్వే డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి నేత ృత్వంలో ఈ భేటీ జరగనుంది. ఇప్పటికే 8,680 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. 2.80 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. నెలరోజుల పాటు జరిగిన రెవెన్యూ సదస్సుల్లోనూ రీ సర్వేకు సంబంధించి లక్షకుపైగా పిటిషన్లు వచ్చాయి. రైతుల విన్నపాల పరిష్కారమే లక్ష్యంగా ఈ సమావేశంలో కీలక నిర?యాలు తీసుకోనున్నట్లు తెలిసింది.

## అమరావతిపై అదే విషం!

కోడ్కు ముందే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు, ఐఏఎస్ అధికారుల క్వార్టర్స్, ప్రిన్సిపల్ సెక్రటరీల బంగళాలు, హ్యాపీనెస్ట్, రోడ్ల అభివ ృద్ధి పనులు, ఎల్పీఎస్ ఇన్రా ౕ వంటి పనులకు సీఆర్డీఏ ఇప్పటికే చాలా వరకు టెండర్లు పిలిచింది. అలాగే అమరావతి అభివ ృద్ధి సంస్థ (ఏడీసీఎల్) కూడా రాజధాని ప్రధాన రోడ్ల నిర్మాణం, అమరావతి వరద విపత్తు ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కొండవీడు వాగు, గ్రావిటీ కెనాల్, పాలవాగు విస్తరణాభివ ృద్ధి పనులకు టెండర్ నోటిఫికేషన్లు ఇచ్చింది. వీటిలో చాలా పనులకు ఈ నెలలోనే టెండర్లు ఖరారు చేయాల్సి ఉంది. ఈసీ నుంచి వీటికి అభ్యంతరాలు రాకపోవచ్చని ఉన్నతాధికారులు అంటున్నారు.

**చంద్రబాబు సీఎం కాగానే..** చంద్రబాబు మళ్లీ సీఎం కాగానే.. రాజధాని నిర్మాణానికి రుణసమీకరణపై ద ృష్టి సారించారు. దీంతో సైంధవులు రంగంలోకి దిగారు. రుణం ఇవ్వొద్దని ప్రపంచబ్యాంకుకు ఫిర్యాదులు పంపారు. రైతులు స్వఛ్ఛందంగా భూమిలివ్వలేదని.. బలవంతంగా వారినుంచి లాక్కున్నారని గతంలో చేసిన ఆరోపణలే మళ్లీ చేశారు. దీంతో బ్యాంకు ఉన్నతాధికారులు, కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు అమరావతిలో పర్యటించి ఆరాతీశారు. క్షేత్ర స్థాయిలో రైతుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఆ తర్వాత లోతైన పరిశీలన చేసి కేంద్రప్రభుత్వాన్ని సంప్రదించిన తర్వాతే ఏడీబీతో కలిసి 15,500 కోట్ల రుణం ఇవ్వాలని నిర?యించింది. అయినా మళ్లీ తాజాగా ఫిర్యాదులు వెళ్లాయి. అమరావతి ప్రక ృతి విపత్తులకు కేంద్రబిందువని.. ఇటీవల వరదలు ముంచెత్తాయని ఇంకోసారి ఫిర్యాదు చేశారు. వీటిపైనా ప్రపంచ బ్యాంకు విచారించింది. అమరావతికి శాశ్వత వరద ప్రణాళిక రూపొందిస్తున్నామని సీఆర్డీఏ వివరించడంతో సంత ృప్తి వ్యక్తం చేసింది. వరద ప్రణాళికల విషయంలో ప్రపంచ బ్యాంకు కూడా అనేక మార్పులను సూచించడం గమనార్హం. ఇప్పుడేమో.. రుణం మంజూరులో తగిన విధానాన్ని పాటించలేదని ఆ బ్యాంకు దేశీయ బ ృందంపై ఆరోపణలు మొదలుపెట్టారు. దీంతో ప్రపంచబ్యాంకు ఇన్స్పెక్షన్ ప్యానెల్ క్షుణ?ంగా పరిశీలన చేస్తోంది. టెండర్ల పర్యవేక్ష క కమిటీ ఒక్కో టెండర్కు ఎన్ని కొర్రీలు వేసింది.. ఎంత పకడ్బందీగా నిబంధనల రూపకల్పన జరిగింది వంటివాటిని సాక్ష్యాలతో వివరిస్తుండడంతో తాజా ఆరోపణలు వీగిపోవడం ఖాయమని ప్రభు త్వ వర్గాలు విశ్వసిస్తున్నాయి. విద్వేష ఫిర్యాదుల వెనుక వైసీపీ నేతలున్నారని.. వారే ఈ పనులు చేయిస్తున్నారని సర్కారు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతిని ఏ విధం గా విధ్వంసం చేశారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత కూడా దానిపై వారికి ద్వేషం పోలేదు. జగన్ రోతపత్రికలో రాజధానిపై విషం చిమ్మడం పతాకస్థాయికి చేరింది. అమరావతి టెండర్లలో ఘోరాలు, గోల్మాల్ జరిగిపోతున్నాయంటూ అసత్య వార్తలను రాస్తోంది. ఇటీవల రాజధానిలో ప్రధాన రోడ్లు, మౌలిక వసతుల పనులకు కలిపి టెండర్లు పిలిస్తే.. భారీగా అంచనాలు పెంచేసి వేర్వేరుగా టెండర్లు పిలిచినట్లు తప్పుడు కథనం రాసింది. ఇలాంటి వార్తలతో ప్రజలను, ప్రపంచ బ్యాంకును తప్పుదారి పట్టించాలన్నది వైసీపీ వ్యూహంగా ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నా యి. అమరావతి నిర్మాణం ముందుకు సాగకుండా చేయడమే వారి దురుద్దేశమని అంటున్నాయి.

## ట్రంప్ వీరంగం

తెలిసిన దయ్యమే కనుక, ప్రమాదం కూడా ఊహించినట్టుగానే ఉన్నది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండోరాకడతో ప్రపంచం ఇప్పటికే ఉత్పాతాలకు సిద్ధపడింది. గద్దెనెక్కగానే ఏం చేయబోతున్నానో ఆయన ముందుగానే చెప్పాడు. అమెరికాకి మళ్ళీ ఔన్నత్యాన్ని అద్దడానికి, గతకాలపు కీర్తిని తెచ్చి తలకు చుట్టడానికి ఇంటాబయటా కూడా సమూల ప్రక్షాళనకు ఒడిగడతానని ప్రమాణం చేశారాయన. అందులో భాగంగా అగ్రరాజ్యానికి తలవంపులు తెచ్చే వెకిలిపనులకు కూడా ఆయన వెనుకాడడం లేదు.పన్నులు, సుంకాలతో ఆయన మిత్రులనూ, శత్రువులనూ ఉక్కిరిబిక్కిరి చేయడం ఆరంభించారు. అక్రమవలసదారులను కట్టకట్టి సైనిక విమానాల్లోకి తోసి సరిహద్దులను దాటించేస్తున్నారు. అనాదిగా అమెరికాతో అనుబంధం ఉన్న కెనడా, మెక్సికోలమీద పాతికశాతం సుంకాలు విధించి, శత్రుదేశం చైనామీద ప్రస్తుతానికి పదిశాతంతో సరిపెట్టాడాయన. అరవైశాతం సుంకాలతో చైనాకు ఊపిరాడకుండా చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పుకున్నా, ఎందుచేతనో వెనక్కుతగ్గారు. మెక్సికో దారికి వస్తున్నదనీ, సయోధ్య కుదిరితే సరేసరి, లేదంటే నెలరోజుల తరువాతైనా వాతలు తప్పవంటూ ఆ తరువాత ఆదేశాల అమలును వాయిదావేశారు ట్రంప్. అమెరికా అధ్యక్షుడి సుంకాలదాడికి ఈ మూడుదేశాలు చేతనైనమేరకు తక్షణ ప్రతీకారం తీర్చుకున్నాయి. అమెరికా తప్పుడు విధానాలమీద ప్రపంచ వాణిజ్యసంస్థలో అమీతుమీ తేల్చుకుంటానని చైనా అంటోంది. మొత్తానికి ట్రంప్ ఆరంభించిన వాణిజ్యయుద్ధం అంతర్జాతీయంగా ప్రకంపనలు స ృష్టిస్తోంది. చాలాదేశాల మార్కెట్ సూచీలు ఆదుర్దాగా కదులుతున్నాయి.

త్వరలోనే యూరోపియన్ యూనియన్ వంతు వస్తుందని కూడా ఆయన ప్రకటించారు. అధ్యక్షుడి అంతిమలక్ష్యం



మిగతాదేశాలను రాయబారానికి దించడం, లొంగివచ్చేవరకూ ఒత్తిడి పెంచడం కనుక ఈ వాణిజ్య యుద్ధానికి అంతా తయారుకాక తప్పదు. ఇప్పటికైతే భారతదేశం జోలికి రాకపోయినా, హార్లీడేవిడ్సన్ వంటి ఉదాహరణలతో, ఎత్తిపొడుపులతో, చిన్నాచితకా దాడితో ఆయన కార్యరంగాన్ని ఎప్పటినుంచో సిద్ధం చేసివుంచారు. ఆ విధానాలను కాస్తంత రుచిచూసిన అనుభవం కూడా ఉన్నది కనుక, ఏయే అంశాల్లో రాజీపడాలో, వేటిని రాజకీయంతో నెట్టుకురావాలో మనం గమనించుకోవాలి. ఈనెలలో మోదీ జరపబోయే అమెరికా పర్యటన, ఆలింగనం స్థాయికి ఎదిగిన ఇద్దరి స్నేహం ఈ విషయంలో ఎంతమేరకు ఉపకరిస్తుందో చూడాలి.

ట్రంప్ సుంకాల యుద్ధానికి మిగతాదేశాలు మొదట్లో కాస్తంత తడబడినా, త్వరితంగానే తట్టుకొని నిలబడతాయి, ఎదురొడ్డిపోరాడతాయి. పెంచిన సుంకాల దెబ్బకు సరుకుల రాకడ తగ్గి, ధరలు పెరిగి సామాన్య అమెరికన్కు సెగపుట్టడానికి కొంత సమయం పట్టవచ్చు. వలసజీవులమీద ఉక్కుపాదం మోపడం జనరంజకంగా ఉంటుందేమో కానీ, అమెరికా ఆర్థికాన్ని రక్షించదని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఆ శ్రామికజనం లేనిదే దేశం కదలదని ట్రంప్కు మాత్రం తెలియదా? రియల్ ఎస్టేట్ సహా చాలా రంగాల్లోకి తన వ్యాపారసామ్రాజ్యాన్ని విస్తరించిన ట్రంప్కు ఖర్చుతక్కువ కూలీలు ఏ అడ్డామీద దొరుకుతారో అవగాహన ఉండదా?ఈ ఏరివేతలు, తరలింపులు ఎంతకాలం, ఏ స్థాయిలో సాగుతాయో తెలియదు కానీ, గద్దెనెక్కిన కొద్దిరోజులకే ట్రంప్ వీరంగం అవధులు దాటిపోతోంది. ప్రజాస్వామ్యానికీ, భావస్వేఛ్ఛకు పుట్టినిల్లని చెప్పుకొనే అమెరికా పునాది విలువలను ఆయన కుదిపేస్తున్నారు. ఏ ఆదర్శాలకు, ఆశయాలకు స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ప్రతీగా నిలబడిందో వాటికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. పదిహేనునెలల గాజాయుద్ధంలో? ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ఎంత అమానవీయంగా వ్యవహరించారో ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. అమెరికా, దాని మిత్రదేశాలు తప్ప, మిగతా ప్రపంచమంతా అక్కడ సాగిన మారణకాండకు తల్లడిల్లిపోయింది. ఈ యూదునాయకుడి ఆధ్వర్యంలో పాలస్తీనియన్ల ఊచకోతను అంతర్జాతీయ సంస్థలూ సంఘాలూ ఖండించాయి. తక్షణమే యుద్ధం ఆగాలనీ, ఆకలితో అల్లాడుతున్నవారికి అన్నం అందాలనీ ఘోషించాయి. అమెరికన్ యూనివర్సిటీల్లో గాజా ఊచకోతలకు వ్యతిరేకంగా విద్యార్థులు సాగించిన ఉద్యమం ఎలా చూసినా హద్దులు దాటిందేమీ లేదు. అమెరికా స్వేఛ్ఛాస్వాతంత్ర్యాలకు ప్రతీకగా ఆ దేశానికి మంచిపేరు తెచ్చిందే తప్ప, అవమానించిందేమీ లేదు. కానీ, నిరసనల్లో పాల్గొన్నవారిని స్వదేశాలకు తిరిగి పంపించేయాలన్న ట్రంప్ నిర?యం ఇజ్రాయెల్ను సంత ృప్తిపరచవచ్చు, నెతన్యాహూను మెప్పించవచ్చు కానీ, అమెరికాపరువు దిగజార్చింది.

## బీసీలపై వైసీపీ కత్తి!

బలహీన వర్గాలంటే తమకు గిట్టదని వైసీపీ నాయకులు మరోసారి నిరూపించుకుంటున్నారు. కల్లు గీత కార్మికుల ఆర్థిక అభ్యున్నతికి టీడీపీ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని ఎలాగైనా అడ్డుకునేందుకు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. 2014-19 మధ్య రాజధాని అమరావతికి వ్యతిరేకంగా పిటిషన్ల అస్త్రాన్ని ప్రయోగించిన వైసీపీ పెద్దలు తాజాగా మరోసారి అదే బాటలో పయనిస్తున్నారు. రాష్ట్రంలోని 3,396 మద్యం షాపుల్లో గీత కార్మికులకు 10 శాతం (340 దుకాణాలు) రిజర్వేషన్ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం జీవో 13 జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నిర?యంతో గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, యాత వంటి బీసీ కులాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. బీసీల పక్షపాతిగా కూటమి ప్రభుత్వానికి పేరు రావడం ఓర్వలేని వైసీపీ పెద్దలు ఈ ప్రక్రియను అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. గీత కార్మికులకు మద్యం దుకాణాలు కేటాయిస్తూ తీసుకున్న నిర?యానికి వ్యతిరేకంగా హైకోర్టులో సుమారు 35 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిలో అధికశాతం వైసీపీ నేతలు, వారి అనుకూల న్యాయవాదులు వేసినవి కాగా.. మిగిలినవి వారి సానుభూతిపరులతో వేయించినవని టీడీపీ నాయకులు ఆధారాలు చూపి మరీ ఆరోపిస్తున్నారు. పిటిషన్లు దాఖలు చేసిన వారిలో వైసీపీ హయాంలో ప్రభుత్వ న్యాయవాదులుగా, స్టాండింగ్ కౌన్సిల్స్గా పనిచేసినవారు ఉండడం వారి ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. బీసీలు ఆర్థికంగా ఎదగకూడదనే దురుద్దేశంతో తాడేపల్లి పెద్దలు తమ అనుకూల న్యాయవాదులతో ఆడిస్తున్న డ్రామాగా దీనిని టీడీపీ భావిస్తోంది. వైసీపీ తొలి నుంచీ బీసీల పట్ల ద్వేషంతోనే వ్యవహరిస్తోందని బీసీ నాయకులు సైతం ఆరోపిస్తున్నారు. టీడీపీ ఆవిరాభావం నుంచి బీసీల పార్టీగా గుర్తింపు పొందింది. ఎన్టీఆర్ తొలిసారి వారికి స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు కల్పించారు. చంద్రబాబు హయాంలో 34 శాతానికి పెంచారు. జగన్ అధికారంలోకి రాగానే 24 శాతానికి కుదించారు. ఈ నిర?యంతో 16వేల పైచిలుకు మంది బీసీలు స్థానిక సంస్థల్లో అధికారానికి దూరమయ్యారు. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన మద్యం పాలసీ కారణంగా 4 వేల కల్లు దుకాణాల వరకు మూతపడ్డాయి. ఇవన్నీ బీసీల పట్ల వైసీపీ ద్వేషానికి నిదర్శనాలని బీసీ నేతలంటున్నారు.

## బీసీలకు 42% సీట్లు

చిత్తశుద్ధి ఉంటే ఇదే శాసనసభ నుంచి ఆ రెండు పార్టీలు బీసీలకు మాట ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కులగణన సర్వేపై మంగళవారం శాసనసభలో సీఎం రేవంత్రెడ్డి ప్రకటన చేశారు. బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్ను అపోహల సంఘం మాట్లాడిస్తున్నట్లు కనిపిస్తోందంటూ పరోక్షంగా బీఆర్ఎసనుద్దేశించి వ్యాఖ్యానించారు. "2011 జనగణన ప్రకారం రాష్ట్రంలో 3,50,03,674 మంది జనాభా ఉంటే.. వీళ్లు (బీఆర్ఎస్) చేపట్టిన ఇంటెన్సివ్ హౌస్ హోల్డ్ సర్వే ప్రకారం 3,68,76,544గా తేలింది. ఇదే డాక్యుమెంట్లోని పేజీ నంబర్ 33లో ఓసీలు 21 శాతంగా ఉన్నారు. కానీ, మా సర్వేలో ఓసీల శాతం పెరిగిందంటున్నారు. పాయల్ శంకర్ మంచోడే. కానీ, వెనుక ఉన్నోళ్లు (బీఆర్ఎస్) ఏది చెబితే అది వింటున్నట్లున్నారు? వాళ్ల లెక్క ప్రకారం.. బీసీలు 1,85,61,856 మంది అంటే... 51 శాతం. ఓసీలు 78,12,858 మంది అంటే 21 శాతం. ఎస్సీలు 63,60,158 మంది అంటే 18 శాతం. ఎస్టీలు 36,02,288 మంది అంటే 10 శాతం. మా ప్రభుత్వ లెక్కల ప్రకారం.. బీసీ జనాభా 56.33 శాతం. అంటే ఈ రోజు బీసీలు పెరిగారా? తగ్గారా? ఓసీలను వాళ్లు 21 శాతంగా చూపిస్తే.. మా సర్వేలో 15.79 శాతంగా తేలింది. ఓసీలు పెరిగినట్లా? బీసీలు పెరిగినట్లు వాస్తవాలను తెచ్చి సభలో పెట్టాం" అని సీఎం అన్నారు.

**సభను తప్పుదోవ పట్టిస్తున్నారు..** గత బీఆర్ఎస్ ప్రభుత్వ సర్వే డాక్యుమెంట్లో నాలుగు కేటగిరీలనే చూపించారని, ముస్లిం మైనారిటీలను చూపించలేదని సీఎం రేవంత్ తెలిపారు. "సభను తప్పుదోవ పట్టిస్తే ఎలా? వారి డాక్యుమెంట్ అధికారికమా? కాదా? అనేది అక్కడ మంత్రులుగా పని చేసినవారుచెప్పాలి. మా సర్వేలో చెప్పిన సమాచారాన్ని మొత్తం మేము ఓన్ చేసుకుంటున్నాం. వంద శాతం ఈ సర్వేను మేము బాధ్యతగా తీసుకుంటున్నాం" అని సీఎం చెప్పారు. ఇంత సమగ్రంగా ప్రభుత్వం సర్వే చేస్తే.. మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్రావు, పద్మారావు, పల్లా రాజేశ్వర్రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంపీ డీకే అరుణ వివరాలు ఇవ్వలేదని ముఖ్యమంత్రి తప్పుబట్టారు. పైగా తప్పుడు లెక్కలు తెచ్చి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. "1931 మాత్రమే కాదు.. ప్రతి పదేళ్లకోసారి జనగణన చేశారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక 2021కు సంబంధించిన జనగణన చేపట్టడం లేదు. బలహీన వర్గాలకు హక్కులు ఇవ్వడం బీజేపీకి ఇష్టం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఎప్పుడూ ఆగని జనగణనను ఎందుకు ఆపారు? అందుకే జనగణన చేపట్టాలని, అందులో కులగణనను కూడా చేపట్టాలంటూ మా పార్టీ నేత రాహుల్గాంధీ ప్రధానిని డిమాండ్ చేశారు. దానికి సమాధానం లేదు. వీళ్లు(బీఆర్ఎస్) సమగ్ర కుటుంబ సర్వే చేసి, ఒకే ఒక కుటుంబం దానిని దాచి పెట్టుకుంది. ఈ డాక్యుమెంటును బయటి గ్రూపుల్లో సర్క్యులేట్ చేస్తున్నారు. మంత్రివర్గ సమావేశంలో పెట్టి ఎందుకు ఆమోదించలేదు? శాసనసభలో ఎందుకు ప్రవేశపెట్టలేదు? ఎందుకు బయట పెట్టలేదు?" అని సీఎం ప్రశ్నించారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ ముగిసే సమయానికి క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పిస్తారు. రేపు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్స్ సందడి చేయనున్నాయి. ఢిల్లీలో 1.56 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం 699 మంది అభ్యర్థులు తమ అద ృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరు హోరాహోరీగా సాగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## సీఎం చంద్రబాబుకు తిరుగులేదు...

ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ 'పద్మశ్రీ' పురస్కారం పొందిన సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ... చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని, ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని... ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయని అన్నారు. అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ అన్నారు. ముఖ్యమంత్రిని ఈ మేరకు ఆయన ఆశీర్వదించారు. 'పద్మశ్రీ' వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు... ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ... దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత మరొకరు లేరని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు. చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్కు ఐటీ వచ్చిందని... ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు. రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఊహించారని నాగఫణి శర్మ అన్నారు. ఐటీ కంపెనీలతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. ఈ ప్రాంతం అంతా ఐటీ కంపెనీలతో, ఐటీ ఉద్యోగులతో నిండిపోతుంది... దేశ, విదేశాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేస్తారు... అలాంటి ఈ ప్రాంతంలో మన సంస్క ృతి, సాంప్రదాయాలు వెల్లివిరియాలి... అవధాన ప్రక్రియ బతకాలి... ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటుకు స్థలం మంజూరు చేశారు అని నాగఫణి శర్మ వివరించారు. పెద్ద పెద్ద ఐటీ సంస్థల మధ్యలో మన తెలుగు సంస్కృతి ఉండాలని ఆయన చేసిన ఆలోచన వల్లనే నాడు అక్కడ అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు చేసినట్లు నాగఫణి శర్మ వెల్లడించారు.



# తనాహ్ టెంపుల్ విశిష్టత అద్భుతం




**మంత్రాలయం (ఫిబ్రవరి04) పల్లె వెలుగు** ఇండోనేషియా సమీపంలో ఉండే బాలి దేశం పేరు మీరెప్పుడైనా విన్నారా..? ఈదేశం మాత్రమే కాదు చుట్టూ అనేక దేశాలు ఉంటాయి. అవన్నీ దీవుల్లో ఉంటాయి. ఈ దీవులన్నీ హిందూ మహాసముద్రం పరిధిలోకి వస్తాయి. అయితే బాలి దేశం దీవుల చుట్టూ ఆవరించి ఉన్న సముద్రాన్ని మాత్రం జావా సముద్రమని పిలుస్తారు. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే.. ఈబాలి దేశంలో మహాసముద్రంలో ఉండే ఓచిన్నపాటి కొండపై ఓ హిందూదేవాలయం ఉంది. ఇది చాలా ఏళ్ల కిందటి నాటిదని చెబుతారు. ఈ దేవాలయం ప్రత్యేకత ఏమిటంటే.. బాలిలోని తబనాన్ అనే ప్రాంతంలో మహాసముద్రంలో కొండపై ఉన్న ఆలయాన్ని తనాహ్ లాట్ టెంపుల్ అని పిలుస్తారు. ఇది హిందూ దేవాలయం. ఇక్కడ సముద్రం, భూమి రెండూ కలసి దైవంగా ఏర్పడ్డాయని నమ్ముతారు. ఈఆలయం చుట్టూ మహాసముద్రం ఉండడంవల్ల పెద్దఎత్తున అలలు వస్తుంటాయి. ఒకసారి అల వస్తే ఆలయం మెట్లన్నీ అందులో మునిగి పోతాయి. అలా నీరు వెళ్లగానే ఆమెట్లు మనకు కనిపిస్తాయి. ఆసమయంలోనే ఆ ఆలయంలోకి వెళ్లాల్సి ఉంటుంది. లేదంటే అల వచ్చినప్పుడు మెట్లపైనే ఉంటే ఆ అలతోపాటే సముద్రంలోకి వెళ్తారు. ఇక ఈఆలయం చుట్టూ ఉన్న చిన్న చిన్న దీవులను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దారు. దీంతో ఇక్కడికి టూరిస్టులు కూడా పెద్దఎత్తున వస్తూ ఉంటారు. కాగా ఈఆలయం కింది భాగంలో అత్యంత పురాతన వస్తువులు ఎంతో విలువైనవి ఉన్నాయట. కానీ వాటికి కంటికి కనిపించని విష సర్పాలు కాపలాగా ఉంటాయట. ఎవరైనా ఆవస్తువులను దొంగిలించాలని చూస్తే అవి కాటు వేసి చంపుతాయని ఇక్కడి స్థానికులు చెబుతారు. ఇక ఈఆలయంలో ఉండే మరో విశేషమేమిటంటే.. ఈ ఆలయం మొత్తం ఒకే రాయిపై ఉంటుంది. పెద్ద బండను ఆలయంగా చెక్కబడింది. దీంతో ఆలయ పరిసరాలు చాలా ప్రక ృతి మనోహరంగా ఉంటాయి. ఇక ఉదయం, సాయంత్రం వేళ్లలో సూర్యోదయం, సూర్యాస్తమయాలను చూసేందుకు రెండు కళ్లు చాలవంటే నమ్మండి. అంతటి సుందరంగా ఈ ఆలయ పరిసరాలు దర్శనమిస్తాయి. అయితే ఈఆలయానికి వెళ్లాలంటే చాలా ఎక్కువ ఖర్చు పెట్టాల్సి ఉంటుందట. ఎందుకంటే ఇక్కడ ప్రాణాపాయ పరిస్థితులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి.. రక్షణ చర్యలకు ఆమాత్రం ఎక్కువ డబ్బును పర్యాటకుల నుంచి వసూలు చేస్తారు లెండి. ఏది ఏమైనా ఈఆలయ విశిష్టతలు భలే ఆశ్చర్యంగా ఉన్నాయి.

# ఓంకార రూపంలో శివాలయం



**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి 04)** రాజస్థాన్ లోని పాలి జిల్లాలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఓంకార రూపములో ఉన్న ఏకైక శివాలయము. ఇది 120 ఎకరాల విస్తీర?ములో గులాబీ రంగు రాళ్లతో 1995 సంవత్సరములో కట్టబడి ఉన్నది. ఇది కట్టటానికి 29 సంవత్సరాలు పట్టినదట. ఇందులో 1008 శివలింగాలు, 108 గదులు,12 జ్యోతిర్లింగాల విశ్వరూపాలు , 108 అడుగుల ఎత్తైన గోపురము ఉన్నాయి.

# జడభరతుడు



**మంత్రాలయం ఫిబ్రవరి 04 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఎంతటి బ్రహ్మజ్ఞానులకైనా, విషయ వాంఛలు ఉండటం వల్ల వారు ఆ రుణాన్ని, ఆ కర్మానుబంధాన్ని తీర్చుకోవడం కోసం ఎన్నో జన్మలు ఎత్తవలసి వస్తుందనడానికి ఉదాహరణ జడభరతుని వ ృత్తాంతం. జడభరతుడు రుషభుడనే రాజుకు కుమారుడు. రాజపుత్రుడుగా పుట్టినా, బాల్యం నుంచి విషయ వాంఛలకు అతీతంగా, దైవభక్తి కలిగి ఉండేవాడు. అందువల్ల అతనిని జడభరతుడని పిలిచేవారు. జఢత్వం అంటే దేనికీ చలించకపోవడం అనే అర్థం ఉంది. అంతేకానీ జడలు కలిగి ఉండటం వల్లకాదు. రుషభుని అనంతరం జడభరతుడు తనకు ఇష్టం లేకపోయినా, రాజ్యపాలన చేపట్టవలసి వచ్చింది. ఎన్నో సంవత్సరాలపాటు ప్రజానురంకజమైన పాలన అందించాడు. ఆయన పాలనలో ప్రజలు ఏ లోటూ లేకుండా హాయిగా ఉన్నారు. పాలనచేస్తూనే,జపధ్యానాలలో మునిగి తేలేవాడు దేనినీ నిర్లక్ష్యం చేసేవాడు కాదు. చివరకు వ ృద్ధాప్యం మీదపడడంతో ఆయన పాలన బాధ్యతలను తన కుమారులకు అప్పగించి, ప్రజాజీవనానికి దూరంగా ఒక నదీతీరానికి వెళ్లి, అక్కడ ఒక పర?శాల నిర్మించుకుని, ప్రశాంతంగా తపస్సు చేసుకుంటూ ఉండేవాడు. నిశ్చలమైన, నిర్మలమైన మనస్సుతో 'జన్మరాహిత్యాన్ని' కోరి చేసే ఆయన తపస్సు శ్రీహరిని మెప్పించింది. శ్రీహరి ఇక మోక్షం అనుగ్రహించాలను కున్నాడు. ఇంతలో జరిగిన ఒక చిత్రమైన సంఘటన భరతుడి జీవితాన్ని మలుపు తిప్పింది.జడభరతుడికి ప్రతిరోజూ నదిలో స్నానం చేసిన తర్వాత, ఒడ్డునే కూర్చుని ధ్యానం చేసుకోవడం అలవాటు. ఒకరోజు ఆయన అలాధ్యానానికికూర్చున్నాడు. అదే సమయంలో నిండు చూలింత అయిన లేడి ఒకటి అక్కడ నీళ్లు తాగడానికి వచ్చింది. దానికి దగ్గరలో నుంచి ఒక పులిగాండ్రింపు వినపడింది. సరిగ్గా అప్పుడే పెద్దపెట్టున పిడుగు పడింది. ఈ రెండు సంఘటనలకు తీవ్రంగా బెంబేలెత్తిపోయింది ఆలేడి. భయంతో వణికిపోతూ, ఒక్క గంతు వేసింది. ఆగంతుకు లేడికి అప్పటికప్పుడు ప్రసవం జరిగిపోయింది. లేడి మాత్రం నీటిలోమునిగిచచ్చిపోయింది. దూరాన కూర్చుని ఇది గమనిస్తున్న జడభరతుడు అక్కడికి చేరుకునేలోపు అప్పుడే పుట్టిన లేడిపిల్ల కూడా నదిలో మునిగిపోతూ కనిపించింది. దాంతో ఆయన ఒక్క అంగలో దాన్ని అందుకుని, చేతుల్లోకి తీసుకున్నాడు. కళ్లు కూడా తెరవని ఆ పసిదాన్ని చూసేసరికి ఆయనలో వాత్సల్యం కలిగింది. దిక్కులేని ఆపసికూనను కొన్నాళ్లు పెంచి, అది కాస్త పెద్దయ్యాక తిరిగి అడవిలో వదిలేద్దామని అనుకున్నాడు. తన పర?శాలకు తీసుకుని వెళ్లి, దానికి సపర్యలు చేశాడు. లేతగడ్డిపరకలు తినిపించాడు. అది కోలుకోవాలని కోరుకున్నాడు. అప్పటినుంచి తల్లి లేని దానికి అన్నీ తానే అయ్యాడు. బంగారు రంగులో మెరిసి పోతూ, అది ఆశ్రమ ప్రాంగణంలో చెంగనాలు వేస్తూ ఉంటేచూసి మురిసి పోయాడు. దాని ధ్యాసలో పడి తన తపోదీక్షను కూడా పక్కన పెట్టాడు. సర్వసంగ పరిత్యాగి అయిన ఆ రాజర్షికి అనుక్షణం దాని ఊహే! దానితో ఆటలే! కాసేపు ఆలేడి ఎక్కడికైనా వెళ్తే, అది తిరిగి వచ్చేవరకు ఆయన ప్రాణం విలవిలలాడేది క్రూరమ ృగ మేదైనా దానిని పొట్టన పెట్టుకుందేమోనని. ఆటల్లో అది యజ్ఞానికని తెచ్చుకున్న సమిధలను అపరిశుభ్రం చేస్తున్నా, దరగేడ్డినితొక్కిపాడుచేస్తున్నాఅదిలించేవాడు కాదు. అది కూడా భరతుడంటే ప్రాణాలు పెట్టేది. ఆయన తినిపిస్తే తప్ప పచ్చగడ్డి కూడా కొరికేది కాదు. ఓసారి ఆ లేడి ఎక్కడికో వెళ్లింది. నాలుగురోజులపాటు తిరిగి రాలేదు. ఎంత వెదికినా కనిపించలేదు. దానికి ఏమైనా అయిందేమోనని బెంగ పెట్టుకుని, ఆయన జబ్బుపడ్డాడు. తనకు అంత్యసమయం వచ్చిందని గ్రహించాడు. సరిగ్గా అదే సమయంలో ఆ లేడి వచ్చి, ఆయన కాళ్లు నాకుతూ ఉండిపోయింది. దానినే చూస్తూ, తన తర్వాత దాని బాగోగులు ఎవరు చూస్తారా అనే బెంగతో ఆయన ప్రాణాలు విడిచాడు. జీవుడు చనిపోయే సమయంలో దేని గురించి ఆలోచిస్తే, ఆత్మ తిరిగి ఆరూపం తీసుకుంటుందని అంటారు. జన్మరాహిత్యం కోరిన భరతుడు చివరి దశలో ఆలేడిపిల్లను చేరదీసి, దాని ధ్యాసలో పడి మరణించడం వల్ల ఆయన అంతవరకు చేసిన తపస్సంతా వ్యర్థమై, మరుజన్మలో ఆయన లేడిగా పుట్టవలసి వచ్చింది. ఆతర్వాత ఆయన మరో జన్మ కూడా ఎత్తవలసి వచ్చింది. అందుకే అంత్య సమయంలో భగవన్నామ స్మరణ చేయాలంటారు.

# కబడ్డీ క్రీడాకారులకు అభినందనలు



**ఆదోని ప్రతినిధి పల్లె వెలుగు జనవరి 04.** తిరుపతి జిల్లా తమిళనాడు బార్డర్లో జరిగిన సీనియర్ క్రీడాకారుడు జగదీష్( డాని )గారి జ్ఞాపకార్థం. 24వ జాలి బ్రదర్స్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. తుంబూర్,తిరుపతి జిల్లా తమిళనాడు బార్డర్ లో ఈనెల ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు తుంబూర్ లో. (ఓపెన్ టు హాల్) కబడ్డీ టోర్నమెంట్ జరిగినది. మొత్తం 40 టీములు పాల్గొన్నాయి. ఆదోని ఫిలిప్స్ కబాడీ టీం. క్వాటర్ లో తమిళనాడు పై గెలిచి. సెమీ ఫైనల్లో కాకినాడ ప్రో కబాడీ అకాడమీ ప్లేయర్స్ పై. ఆరు పాయింట్లతో ఓడిపోయి. హోమ్ టీం చిత్తూర్ తో ఆడి. నాలుగో బహుమతి 15000.%=౦% మరియు 3.అడుగుల కప్పు సాదించారు. మన ఆదోని ఫిలిప్స్ కబాడీ టీం నాలుగో బహుమతి సాధించినందుకు. ఫిలిప్స్ కబాడీ సీనియర్స్ ప్లేయర్స్. .అమర్ ప్రకాష్. రామంజి. మారి. జయరాం. దుబ్బ. గోపి. నాగరాజ్. %ఖ%.రవి.%ఖ%. రాజు. గోవిందు. పరిష. పెద్ద ఎల్లప్ప. జూనియర్ ప్లేయర్స్ కు అ అభినందనలు తెలిపారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

## ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్ష



**శిరివెళ్ళ :పల్లె వెలుగు** మంగళవారం నాడు మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తల చే డాక్టర్ ముకేశ్ మరియు సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ముఖేష్ మాట్లాడుతూ మంచి ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తూ ప్రమాదకరమైన అంశాలపై దూరంగా ఉండాలని సూచించారు. మంచి పోషకాహారం తీసుకుంటూ ప్రతిరోజు వ్యాయామం చేస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. వీలైనంత ఎక్కువ కాలం తల్లి పాలను తీసుకోవడం వలన క్యాన్సర్ ముప్పు తగ్గుతుందని తెలిపారు. ధూమపానము ఆల్కహాలు బహుళలైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని తెలిపారు. సిహెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన వరల్డ్ క్యాన్సర్ దినం జరుపుకుంటామని తెలిపారు

క్యాన్సర్ ను తొలి దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే నియంత్రణ సాధ్యమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు క్యాన్సరు వ్యాధి 2వ కారణమని తెలిపారు. ప్రతి ఐదు క్యాన్సర్ మరణాలకు స్మోకింగ్ ముఖ్య కారణమని ఒక్క స్మోకింగ్ 15 రకాల క్యాన్సర్లకు కారణం అవుతుంది అని తెలిపారు. బాడీలో ఎక్కడ క్యాన్సర్ వచ్చినా మరియు 14 రోజులకు మించి రోగ లక్షణాలు తగ్గకపోతే డాక్టర్లచే పరీక్షలు చేయించుకుని నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా ఒక కోటి క్యాన్సర్ రోగులు ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయని, ఇండియాలో ఏటా 11 లక్షలు మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు తెలిపారు. క్యాన్సర్లు అనేక రకాలు ఉన్నాయని క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన సరిగా లేదని క్యాన్సర్ కు వ్యతిరేకంగా, క్యాన్సర్ రహిత భవిష్యత్తు అనే ఉమ్మడి లక్ష్యంతో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పి హెచ్. ఎన్.సరస్వతి సూపర్వైజర్ సుభాషిని ఎం. ఎల్. హెచ్. పి. సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఐఎంఏ, ఉదయానంద ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ





**-ర్యాలీ ప్రారంభించిన ఏ. ఎస్. పి.జావళి అలోన్స్**

**-క్యాన్సర్ పై ప్రజా అవగాహన కరపత్రాల విడుదల**

**-టౌన్ హాల్ ప్రాంగణంలో క్యాన్సర్ పరీక్షల పింక్ బస్ శిబిరం**

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 04.పల్లె వెలుగు** ):నంద్యాల ఐఎంఏ, ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో, ఉదయానంద ఆసుపత్రి వైద్యులు భార్గవరెడ్డి, క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్, డాక్టర్ నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ వైద్య నిపుణులు డాక్టర్ సుస్మిత, క్యాన్సర్ రేడియేషన్ నిపుణులు డాక్టర్ సురేఖ ల నిర్వహణలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఉదయం ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు క్యాన్సర్ వ్యాధిపై ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎ.ఎస్.పి . జావళి ఆలోన్స్ జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎఎస్పీ జావళి ఆలోన్స్ , మాజీ పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవి క ృష?, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి గుర్తించగానే భయాందోళనలకు గురి కావలసిన అవసరం లేదని,క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా క్యాన్సర్ ను ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య వసతులతో నయం చేయవచ్చని అన్నారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు రాకమునుపే కొన్ని క్యాన్సర్లని ముందస్తుగా కనుక్కునే పరీక్షలు చేయించుకోవడం అవసరమన్నారు. క్యాన్సర్ వ్యాధి చికిత్సలు ఎన్టీఆర్ ఆరోగ్య సేవలో ఉచితంగా అందుతున్నాయన్నారు. నంద్యాల ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ చికిత్సల అత్యాధునిక వసతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్యాన్సర్ పై ప్రజా అవగాహన కరపత్రాలను అతిధులు ఆవిష్కరించారు. గరాశేయ క్యాన్సర్ కు, రొమ్ము క్యాన్సర్ కు మరియు ఇతర క్యాన్సర్ పరీక్షలను నిర్వహించే ఉదయానందా క్యాన్సర్ ఆసుపత్రి పింక్ బస్సును ప్రారంభించారు.

**పింక్ బస్ లో క్యాన్సర్ వ్యాధి పరీక్ష శిబిరం**

టౌన్ హాల్ ప్రాంగణంలో ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి పింక్ బస్సులో ఉచితంగా గరాశేయ ముఖ ద్వార క్యాన్సర్ గుర్తించే ప్యాప్ స్మియర్ పరీక్షలు, రొమ్ము క్యాన్సర్ ను గుర్తించే మ్యామోగ్రఫీ పరీక్షలు, కోల్పోస్కోపి పరీక్షలను నిర్వహించే శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉదయానంద ఆసుపత్రి నిర్వాహకులు పరమేశ్వర రెడ్డి, రామక ృష?రెడ్డి, కేశవరెడ్డి విద్యాసంస్థల చైర్మన్ కేశవరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ గేలివి సహదేవుడు, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం గౌరవాధ్యక్షురాలు డాక్టర్ నర్మద, అధ్యక్షురాలు డాక్టర్ కల్పన,

కార్యదర్శి డాక్టర్ అనూష, డాక్టర్ భాగ్యలక్ష్మి,లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరిరమేష్ ,కోశాధికారి మామిల్ల నాగరాజు, సభ్యుడు మేడా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి..

## పాడిపంటలు మాసపత్రిక రైతులకు ఎంతో ఉపయోగకరం ఏఓ ...




**వెలుగోడు ఫిబ్రవరి 04 పల్లె వెలుగు** వెలుగోడు మండలంలోని అబ్దుల్లాపురం గుంతకందాల గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పంటను పరిశీలించి మెలుకువలు తెలిపారు. పాడిపంటలు మాసపత్రిక కొరకు ఏడాదికి 300 రూపాయలు చెల్లించి రైతులు ఆధునిక వ్యవసాయ సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు. మొక్కజొన్న పంట సాగుకు సారవంతమైన, నీరు ఇంకే నల్లరేగడి నేలలు అనుకూలమైనవన్నారు. నీరు నిల్వ ఉండే భూములు పనికిరావన్నారు. విత్తన మోతాదు 8 కేజీలు ఎకరానికి వేసుకోవాలని, కిలో విత్తానాలకు 3 గ్రాముల మంకోజెబ్ లేదా థైరం లేదా కాప్టాన్‌తో విత్తనశుద్ధి చేసుకున్నట్లయితే లేతదశలో మొక్కలను తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చన్నారు. విత్తే సమయంలో 1/3 వంతు నత్రజని, భాస్వరం, 1/2 వంతు పొటాష్ వేసుకోవాలని, మొక్కల్లో జింకు లోపం (ఆకుల మధ్య భాగం పసుపుపచ్చ రంగులోకి మారడం, లేత పైరు తెల్ల మొగ్గగా మారడం) కనిపిస్తే లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున జింక్ సల్ఫేట్‌ను కలిపి పైరుపై పిచికారీ చేయాలని ఏఓ సూచించారు. అలాగే ఈ పంటలకు సోకే వివిధ రకాల తెగుళ్ల నివారణకు పలు సూచనలు రైతులకు తెలిపారు. మండలంలో అపరాలు పంట కోత దశలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అప్సర్ రామలక్ష్మి పలువురు రైతులు పాల్గొన్నారు.




# తెలంగాణ తొలి మాజీ సీఎం కేసీఆర్ సోదరి దశదినకర్మ: హాజరైన బీఆర్ఎస్ నేతలు

**పల్లె వెలుగు ఫిబ్రవరి 04: బ్యూరో** హైదరాబాద్ చంద్రారెడ్డి గార్డెన్లో తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఐదవ సోదరి చీటి సకలమ్మ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి విజయ్ కుమార్ కార్తీక్. నాగరాజు ముదిరాజ్. నన్నయ రెడ్డి. రాకేష్. సాగర్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు.



# క్యాన్సర్ పై అవగాహన సదస్సు







## -ఆహారపు అలవాట్ల మార్పు ద్వారా క్యాన్సర్ ను నియంత్రించవచ్చు

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 04 . పల్లె వెలుగు ):ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నంద్యాల నేషనల్ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.నేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సదస్సులో ప్రముఖ సీనియర్ వైద్యులు డా.గెలివి సహదేవుడు పిపిటి స్లైడ్స్ ద్వారా వివిధ రకాల క్యాన్సర్ ఛాయా చిత్రాలను చూపిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో క్యాన్సర్ జయించిన రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ అధినేత మారుతి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా సుమారు 400 మంది విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు రెడ్ క్రాస్ డీప్ఓ అబ్దుస్ సమి తదితరులు పాల్గొన్నారు.డా.సహదేవుడు మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు ఇవ్వని మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని, అలాగే పొగాకు, గంజాయి, డ్రగ్స్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ ల, ప్లాస్టిక్ కారకాల ద్వారా, ఒత్తిడి వల్ల కూడా వస్తుందని, సరైన చికిత్స, అవగాహన, ఆత్మవిశ్వాసం ద్వారా దీన్ని జయించవచ్చని వివరించారు బాలికలకు హెచ్పివి వాక్సిన్ వేయించడం ద్వారా మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను నియంత్రణ చేయొచ్చని వివరించారు.క్యాన్సర్ ను జయించిన రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ మాట్లాడుతూ తన అనుభవాలను, బాధలను, ఆత్మవిశ్వాసం తో కోలుకున్న విధానాన్ని ,ఆత్మవిశ్వాసం మనోధైర్యం తో దేన్నైనా జయించవచ్చని విద్యార్థులకు వివరించారు.నేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా క్యాన్సర్ పై అవగాహన కల్పించిన డా.సహదేవుడుకి, సదస్సు ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా, వైభవోపేతంగా రథసప్తమి వేడుకలు







నంద్యాల అగ్రికల్చర్ . ఫిబ్రవరి 04 . పల్లె వెలుగు ):నంద్యాల శ్రీ భగవత్ సేవా సమాజ్ ప్రాంగణంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈరోజు రథసప్తమి వేడుకలు అనేక భక్తుల మధ్యన పాలకవర్గం వారు లోక కల్యాణం కోసం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ వారి బ ృందం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గణపతి పూజతో ప్రారంభించి, ప్రతి మంగళవారం నిర్వహించే అష్టదళ పాద పద్మారాధన సేవ అనంతరం, సూర్య ఆరాధనలు, సూర్య నమస్కారాలు తదుపరి కార్యసిద్ధి గణపతి హోమం, దశభుజ గణపతి హోమం, శ్రీ ధన్వంతరి హోమం, శ్రీ సుదర్శన హోమం, అరుణ హోమం, ఇత్యాది హోమాల తరువాత మహా పూరా?హుతి పిదప మహా మంగళ నీరాజనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భగవత్ సేవా సమాజ్ కార్యదర్శి శ్రీనివాసులు భక్తులు పాల్గొన్నారు.







# రైల్వే లో సీనియర్ సిటిజన్ లకు 50 శాతం రాయితీ ఇవ్వాలి

## ప్రత్యేక భోగి వసతి కూడా కల్పించాలి
## రైల్వే అధికారులకు వినతి పత్రం
## అందజేసిన జిల్లా రైతు, వయోవృద్ధుల సంఘం నాయకులు

నంద్యాల, పల్లె వెలుగు ఫ్రిబ్రవరి 04:- 60 సంవత్సరాలు దాటిన వయోవ ృద్ధులకు అందరికీ రైల్వే టికెట్లపై50% శాతం రాయితీ కల్పించాలని, వయోవ ృద్ధులకు అన్ని రైళ్లలో ప్రత్యేక భోగి వసతి కల్పించాలని కోరుతూ మంగళవారం రైతు సంఘం, వయో వ ృద్ధుల సంఘం ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం స్టేషన్ మాస్టర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏ రాజశేఖర్, ఏ నాగరాజు, టి మద్దులు,కే మహమ్మద్ గౌస్, శంకరయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, వీర సేన, భాస్కర్, వెంకటేశ్వర్లు, గఫూర్, బసవరాజు, ఖాజా,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ. నాగరాజు,సీనియర్ సిటిజన్ నాయకులు తోటమద్దులు, శంకరయ్య కే. మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన వారికి వచ్చే ఆదాయ వనరులు చాలా తక్కువగా ఉంటాయని కుటుంబ సభ్యుల పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని,మరికొందరు కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలు తగ్గిపోయి ఎలాంటి ఆధారం లేకుండా విడిగా జీవించే పరిస్థితి కొనసాగుతుందన్నారు.దూర ప్రయాణం చేయాలన్న, పుణ్యక్షేత్రాలను దర్శించాలన్న ఆర్థిక స్తోమత లేక చాలా ఇబ్బంది పడుతున్నారని గతంలో ఇలాంటి రాయితీ వసతిని కల్పించారన్నారు. చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల ఆర్టీసీ బస్సులలో 25% శాతం టికెట్ పై రాయితీని కల్పిస్తున్నారు కానీ గతంలో రైళ్లలో ఇస్తున్న రాయితీని కేంద్ర ప్రభుత్వం తొలగించటం వల్ల వయోవ ృద్ధులందరికీ చాలా అసౌకర్యంగా ఉన్నదన్నారు. పుణ్యక్షేత్రాలను దర్శించలేక పోతున్నామని అందువలన కేంద్ర ప్రభుత్వము, రైల్వే శాఖ మంత్రి ఆలోచించి రైల్వే టికెట్ పై 50%శాతం రాయితీని కల్పించి, వ ృద్ధులందరికీ అన్ని రైళ్లలో ప్రత్యేక భోగిని ఏర్పాటు చేసి వయోవ ృద్ధుల జీవనానికి సహకరించవలసినదిగా కోరారు.



# కాంగ్రెస్ నాయకులకు గండి చిత్తారమ్మ జాతరకు ఆహ్వాన పత్రిక అందజేసిన





## మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 04 బ్యూరో షామీర్పేట మండలం పొన్నాల గ్రామంలో ఈనెల 9న జరిగే గండి చితారమ్మ పెద్దమ్మ జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కి, బి బ్లాక్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ కి, జవహర్ నగర్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ యాదవ్ కి, కీసర మండల శాఖ అధ్యక్షులు కోళ్ల క ృష? యాదవ్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నాల గ్రామం మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ స్వామి రమేష్, గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు క ృష? తదితరులు పాల్గొనడం జరిగింది.

## గిన్నిస్ బుక్కులో స్థానం పొందిన ఆవు
## బ్రెజిల్లో రికార్డుస్థాయి ధరతో -గిన్నిష్ బుక్కుకెక్కిన ఆవు



మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి(ఫిబ్రవరి04).బ్రెజిల్ లో ఆవు రికార్డుధర స్థాయి పలికి గిన్నిస్ బుక్కులో ఆవు చోటు చేసుకుంది. ఆవు పాలివ్వడం చూశాం కనీ కాసుల పంట పండించడం ఎప్పుడైనా చూశారా? బ్రెజిల్లో జరిగిన వేలంలో ఆగోవు అత్యధిక ధరకు అమ్ముడు పోయి రికార్డు ధర స ృష్టించింది. ఆ ధర ఏకంగా, 4.8 మిలియన్ డాలర్లు మన ధరలో సుమారు రు 40 కోట్లకుపైగా ధరపలికి ఔరా అనిపించడం గమనార్హం.

## రైతులకు మరియు ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్
### ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్



పల్లె వెలుగు నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04, బ్యూరో లింగాల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో,భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల మధ్య తరగతిలో ప్రజలకు రైతులకు మరియు ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ సందర్భంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరియు ఆర్థిక మంత్రివర్యులు శ్రీమతి నిర్మల సీతారామన్ కి రాష్ట్ర పిలుపుమేరకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు మండల నాయకులు గువ్వాని నవీన్, విషు? చారి, మహేష్, లింగస్వామి, చంద్రమోహన్, సైదులు, వెంకటయ్య, శ్రీను, తదితరులు పాల్గొనడం జరిగింది


## గౌతమ్ నగర్ డివిజన్ కు నిధులు మంజూరు చేయండి
### జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ మేకల సునీత వినతి




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 03: బ్యూరో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రింటింగ్ లో ఉన్న అభివ ృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మంగళవారం జోనల్ కమీషనర్ రవి కిరణ్ కు వినతిపత్రం అందజేశారు. గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న పనులు ఆగిపోవడంతో పలు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్ ద ృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలో నిధులు మంజూరుకు చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, మల్లికార్జున నగర్ వెలేూరే అసోసియేషన్ ప్రతినిధి అచ్యుతరావు, కావాలి శ్రీనివాస్, నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు




## చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో భారీ అగ్నిప్రమాదం




హైదరాబాదు నగర శివార్లలోని చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. తొలుత శేషసాయి కెమికల్ పరిశ్రమలో మంటలు చెలరేగాయి. కొద్దిసేపట్లోనే ఆ మంటలు పక్కనే ఉన్న మహాలక్ష్మి రబ్బర్ కంపెనీకి విస్తరించాయి. దాంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. రసాయనాల కారణంగా ఘాటైన పొగ వెలువడింది. స్థానికులు ఆ వాయువులు పీల్చడంతో తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

# దేశప్రజలందరికి నచ్చిన మోదీ సర్కార్ వికసిత్ భారత్





## 12 లక్షల వరకు ఆదాయం పై పన్ను మినహాయింపు ప్రకటనతో..

పల్లె వెలుగు కల్వకుర్తి ఫిబ్రవరి 04 బ్యూరో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కి, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ కి పాలాభిషేకం ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, రూరల్ బిజెపి అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనువాసు కేకే గార్ల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై అటల్ జీ చౌరస్తా లో పాలాభిషేకం నిర్వహించారు.

**బిజెపి పార్టీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి, ఎర్రవోలు శ్రీనువాసు కేకే మాట్లాడుతూ...** మోదీ పాలనలోనే ఆదాయపు పన్ను పై అత్యంత అధిక మినహాయింపు పరిమితులు ఇవ్వబడ్డాయి.. మొదటి నుండి మధ్య తరగతి ప్రజల ప్రగతికి పాటుపడిన ఏకైక ప్రధాని మన నరేంద్ర మోదీ. మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన కల నెరవేరింది.. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 – 26తో మధ్యతరగతి కుటుంబాలపై, ఉద్యోగులపై ఉన్న పన్ను భారాన్ని తగ్గించింది. 12 లక్షల వరకు ఆదాయం పై పన్ను మినహాయింపు ప్రకటనతో కొన్ని కోట్ల మంది ప్రజలు సంబరాలు చేసుకోవడానికి కారణమైన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రజలందరి తరపున హార్దిక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ దుర్గయ్య, నాగర్ కర్నూలు జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్స్ చెక్కల లక్ష్మణ్, మాలే శ్రీశైలం గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్ సుందూర్ శేఖర్, బైకని శ్రీశైలం యాదవ్, దుడ్డు క ృష?, రాములు బిజెపి నాయకులు నాగిళ్ల బుచ్చయ్య, మోక్తాల వెంకటయ్య, జంతుక జానయ్య, గజ్జె ఆనంద్, విషు? చారి, పద్మ ప్రశాంత్, వడ్డే రాజు, సింహాద్రి, బైకని అశోక్, పద్మ ప్రశాంత్, శ్రీనివాస్, నాగిళ్ల సందీప్, బాబూ, ప్రవీణ్ రెడ్డి, రవి నాయక్, కేశవులు, నర్సింహ, శ్రీనివాస్, పవన్, బాలు, భీష్మ, శ్రీహరి, రవీందర్, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వేరువేరు ఘటనలలో ఇద్దరు ఎస్ఐల మృతి

పల్లె వెలుగు ఫిబ్రవరి 04 మంచిర్యాల, బ్యూరో తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో రెండు దురదృష్టకర ఘటనలు చోటుచేసుకుని పోలీస్ డిపార్ట్మెంట్ లో విషాదాన్ని మిగిల్చాయి. మంచిర్యాల జిల్లా జన్నారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ–2 గా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ తానాజీ (60) గుండెపోటుతో కన్నుమూశారు. ఇక జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ శ్వేత మృతి చెందారు. మంచిర్యాలలో గుండెపోటుతో ఎస్ఐ మృతి: మంచిర్యాల జిల్లా జన్నారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ–2 గా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ తానాజీ (60) తెల్లవారుజామున తన క్వార్టర్లో ఉన్న సమయంలో హఠాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. తానాజీ స్వస్థలం ఉట్నూర్ మండలం, ఎందా గ్రామం... ఆయన అకస్మాత్తుగా మృతి చెందడం సహోద్యోగుల మధ్య తీవ్ర విషాదాన్ని నింపింది. జగిత్యాలలో రోడ్డు ప్రమాదం ఎస్ఐ శ్వేత మృతి: జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అదుపుతప్పిన కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న జగిత్యాల హెడ్క్వార్టర్స్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్వేత తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ఆమె మృతి చెందింది. శ్వేత గతంలో వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహన దారుడు కూడా మృతి చెందాడు. ఆమె అకాల మరణం పోలీస్ శాఖను శోకసంద్రంలో ముంచేసింది. ఈ రెండు ఘటనలు పోలీస్ శాఖలో తీవ్ర విషాదాన్ని నింపాయి. శ్వేత, తానాజీ మృతిపట్ల సహోద్యోగులు, కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. మరణించిన అధికారుల కుటుంబాలకు పోలీస్ శాఖ సంతాపం తెలిపింది.



## జర్నలిస్ట్ పాలూరి రమణ అరెస్టును, సీఐ శేషయ్య వ్యాఖ్యలను ఖండిస్తూ..

## నంద్యాల జిల్లా ఎస్పీ కి వినతి



- **జర్నలిస్ట్ పాలూరి రమణ అరెస్టును ఖండిస్తున్నాం**
- **జర్నలిస్ట్ రమణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సిఐ పై చర్యలు చేపట్టాలి**
- **జర్నలిస్టులపై దాడులను ఆపాలి హక్కులను కాపాడాలి**
- **సీఎం జర్నలిస్టుల మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 04 . పల్లె వెలుగు ):సీనియర్ జర్నలిస్ట్ పాలూరి రమణ మంత్రులు తీసి భరత్ ఎన్ ఎం డి ఫరూక్ లపై పలు ఆరోపణలు చేస్తూ తన యూట్యూబ్ ఛానల్ లో పోస్ట్ చేసిన విషయంపై అలాగే మంత్రి టీజీ భరత్ సన్నిహితుడు విటల్ శెట్టి ఫిర్యాదుతో పోలీసులు కేసులు నమోదు చేసి కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య గత శనివారం రాత్రి అరెస్టు చేయడం జరిగింది. రమణను కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య శనివారం రాత్రి అరెస్టు చేస్తున్న సందర్భంలో ఉదయాన్నే పోలీస్ స్టేషన్ కు వస్తానని చెప్పినా కూడా సిఐ వినకుండా... దొంగల కోసం అర్ధరాత్రి వస్తాని చెప్పి అనుచిత వ్యాఖ్యలు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో సీనియర్ జర్నలిస్ట్ రమణ పై సిఐ శేషయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం నంద్యాల జిల్లా జర్నలిస్ట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. సిఐ శేషయ్య పై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు సీనియర్ పాత్రికేయులు ప్రభాకర్ చౌదరి,శ్రీనివాసులు మాట్లాడుతూ...ఉమ్మడి కర్నూలు జిల్లాలో జర్నలిస్టుగా పలు మీడియా సంస్థలలో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ పాలూరి రమణను గత శనివారం పోలీసులు అరెస్టు చేశారని, ఈ నేపథ్యంలో సిఐ శేషయ్య జర్నలిస్ట్ రమణను దొంగల కోసం అర్ధరాత్రి వస్తామని అని అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది యావత్ జర్నలిస్టులను అవమానపరిచినట్లే అని అన్నారు. ఏదైనా మీడియాలో వార్తలు జర్నలిస్టులు ప్రచురించినా, పోస్ట్ చేసిన వాటిపై ఖండనలు, పరువు నష్టం దావా వేయవచ్చని అయితే ఓ సీనియర్ జర్నలిస్టును సిఐ అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరచడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. సిఐపై చర్యలు తీసుకోవాలని కర్నూల్ డిఐజిని, నంద్యాల జిల్లా ఎస్పీని కోరడం జరిగిందని తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ స్పందిస్తూ సిఐపై తగిన చర్యలను చేపడతామని హామీ ఇచ్చారన్నారు. నంద్యాల జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు జాకీర్, ప్రదీప్, మాట్లాడుతూ... కర్నూలు మూడో పట్టణ సిఐ శేషయ్య జర్నలిస్టు రమణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జర్నలిస్టులను దొంగలుగా, దోషులుగా, గుండాలుగా చూడడం, దాడులు చేయించడం సరైన పద్ధతి కాదని ఇటువంటి చర్యలకు స్వస్తి పలకాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జర్నలిస్టుల పట్ల మంచి ప్రవర్తనతో ఉండాలని నాయకులకు, అధికారులకు సూచనలు ఇచ్చారని, అయితే సీఎం సూచనలను రాష్ట్రంలో ఎక్కడ పాటిస్తున్నట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను వేధించడం, బెదిరించడం, దాడులు చేయడం వంటివి ఇకపైనా జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జర్నలిస్టుల, మీడియా స్వేచ్ఛను కాపాడాలని, అధికారులకు ఆదేశాలను సూచనలను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా జర్నలిస్ట్ యాక్షన్ కమిటీ సభ్యులు....... పాల్గొన్నారు..

## హలో మాదిగ – చలో హైదరాబాద్

**లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి:**

**ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాలు**

ఫిబ్రవరి 7న (శుక్రవారం) పల్లె వెలుగు పద్మశ్రీ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారు హైదరాబాదులో తలపెట్టిన లక్షడప్పులు–వేల గొంతులు కార్యక్రమం వాల్ పోస్టర్లను సిరివెళ్ల మండలంలో గల పలు గ్రామాలలో గుంప్రమాండిన్న, ఎర్రగుంట్ల సిరివెళ్ల గోవింద పల్లె నందు ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ ఎంఎస్పి పార్టీ ఇన్చార్జి మేకల దస్తగిరి మాదిగ, సిరివెళ్ల మండల ఎం ఎస్ పి పార్టీ అధ్యక్షుడు పెద్ద ఉసేని మాదిగ, ఎమ్మెస్ పి పార్టీ సీనియర్ నాయకులు బడితల శివ మాదిగ, నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ బడితల మారి మాదిగ మరియు సిరివెళ్ల మండల ఎంఆర్పిఎస్ కన్వీనర్ గాలి జైపాల్ మాదిగ తదితరులు పాల్గొని లక్ష డబ్బులు– వేల గొంతులు పోస్టర్లను విడుదల చేశారు. సిరివెళ్ల మండలంలో ఉన్న గ్రామాలలో గల ప్రతి మాదిగ జాతి ముద్దుబిడ్డలందరు ఇంటికొక డప్పుతో కదలి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు తాలూకా నాయకులు మండల నాయకులు గ్రామాలలో ఉన్న ప్రతి ఒక మాదిగ బిడ్డ లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమానికి ఏడవ తారీకు కదలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





## లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమం ను జయప్రదం చేద్దాం.

**ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీనివాసులు మాదిగ పిలుపు.**

**గోడ పత్రికలను విడుదల చేసిన ఎం ఆర్పిఎస్ నాయకులు.**



బేతంచెర్ల ఫిబ్రవరి 4 పల్లె వెలుగు . ఎస్ సి వర్గీకరణ పిలుపు ఫై,లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమం ఈ నెల 7 వతేది శుక్రవారం నాడు హైదరాబాద్ ఎల్ బి స్టేడియం నుండి, బుద్ద విగ్రహం వరకు నిర్వహించు భారీ ప్రదర్శనా కార్యక్రమమంలో మాదిగ లందరూ పాల్గొని జయ ప్రధం చేయాలని, జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్ల శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. వీరు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని 1994 జులై 7 న స్థాపించి,సుధీర్ఘ కాలం ఎస్సి వర్గీకరణ కోసం లెక్కకు లేనన్ని పోరాటాలు చేసి, ఎన్నెన్నో నిఠరేధాలను ఎదుర్కొని, ఎన్నో ఎన్నెన్నో అవమానాలు భరించి,పట్టు వదలని విక్రమార్కుడుగా,మాదిగల పోరాట ధీరునిగా నిలబడి,సుప్రీం కోర్టు వరకు ఈ ఎస్సి వర్గీకరణ ను తన భుజా స్కందాల మీద వేసుకొని,సుప్రీం కోర్టులో ఎస్సి వర్గీకరణ చట్టం అమలు చేయించిన, ఉభయ రాష్ట్రాల మాదిగలకు దిక్సూచి, పద్మశ్రీ మంద క ృష? మాదిగ పిలుపు ఫై,ఇంటికి ఒక డప్పు,ఊరికి ఒక వాహనం ప్రకారం మాదిగ లందరూ కలిసి ఫిబ్రవరి 7న శుక్రవారం హైదరాబాద్ కు కదలి రావాలని ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్ల శ్రీనివాసులు,ఎం ఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఎ. రామ సుబ్బయ్య, ఎద్దు పెంట గిడ్డయ్యల ఆధ్వర్యంలో బేతంచెర్ల పట్టణము లోని దుర్గా పేటలో ఎంఆర్పిఎస్ బేతంచెర్ల మండల నాయకులతో కలిసి ఎస్సి వర్గీకరణ సాధన కార్యక్రమం ఫై,లక్షల డప్పులు –వేల గొంతులు, అను గోడ పత్రికలను,మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ బేతంచెర్ల మండల నాయకులు నడ్డి శ్రీనివాసులు, సుందర రాజు,జొళ్లు పక్కిరయ్య,నత్తి ఆనంద రావు గూటం తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపై విద్యుత్ తీగలు.

**పొంచి ఉన్న ప్రమాదం**

**స్పందించని స్థానిక విద్యుత్ శాఖ అధికారులు.**

**సమస్యపై విలేజ్ హెల్పర్ బిల్ రీడర్ మేకపోతు గాంభీర్యం.**



రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 4 పల్లె వెలుగు విద్యుత్ లైన్ లాగిన కాంట్రాక్టర్ సిబ్బంది తప్పిదం. వెరసి ఓ దళిత కుటుంబానికి విద్యుత్ సప్లై ప్రాణాంతకంగా ప్రమాదం పొంచి ఉంది. నివసించే ఇంటి గోడకు విద్యుత్ తీగలు తగిలి (టచ్ అయ్యి) ఇతరులకు సప్లయ్ ఇచ్చారు. ప్రమాదం పొంచివుంది విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని ఫిర్యాదు చేసినా స్పందించని నిర్లక్ష్య వైఖరి రుద్రవరం మండలం చిలకలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో చోటు చేసుకున్నది. గతంలో ఎప్పుడే గాని ఇటువంటి ప్రాణాపాయ పరిస్థితి తలెత్తలేదు గ్రామంలో ప్రస్తుతం విద్యుత్ స్తంభాలను మార్చి ఇతర చోట పోల్స్ పాతడం వల్ల రెండు నెలలుగా ఇంటికి విద్యుత్ తీగలు టచ్ అయ్యాయి మరో వారం రోజుల్లో లక్ష్మీ నరసింహ స్వామి పారువేట తిరునాళ ఉంది ఇంటికి కలర్స్ వేయకోవాల్సి ఉంది బంధు మిత్రులను ఇంటికి పిలుచుకోవాలన్నా పరిస్థితి ప్రాణాంతకంగా పొంచివుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలు ఇంటికి టచ్ కాకుండా సరి చేయమని స్థానిక విద్యుత్ సిబ్బందికి అధికారులకు గత రెండు నెలలుగా ఎంత చెప్పినా ప్రాధేయ పడినా తీగలు సర్దుబాటు చేయకపోవడం పట్ల ఎవరు చస్తే మాకేంటి అన్నట్లు వ్యవహరించడం అన్యాయం బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిలకలూరు గ్రామంలో విద్యుత్ ఉద్యోగి వినియోగ దారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ విద్యుత్తు ఏఈ ఎడిఇ కలెక్టర్ కు చెప్పుకున్నా తనను ఏవరేమి చెయ్యలేరు అంటూ నిర్లక్ష్య సమాధానంతో విద్యుత్ వినియోగదారుల సహనాన్ని పరీక్షిస్తున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది కాంట్రాక్టర్ సిబ్బంది ఇరువురు కలసి సంయుక్తంగా చేసిన తప్పిదం సరిదిద్దమని ప్రదేయపడితే చూస్తాం చెప్తాం అంటూ రెండు నెలలుగా కాలయాపన చేస్తున్నారు. పెను ప్రమాదం అని తెలిసిన స్పందికపోవడం సమస్యను అధికారులకు వివరించి పరిష్కారానికి క ృషి చేయాల్సిన హెల్పర్ %d% బిల్ రీడర్ సమస్యను మరింత జటిలం చేసేలా ప్రవర్తిస్తూ ఎవరు చస్తే మాకేంటి మాకేమీ కాదు అన్న చందంగా వ్యవహరిస్తున్నాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించండి






## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 04 . పల్లె వెలుగు** ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించడం వల్ల అధిక లాభాలు వస్తాయని సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీక ృష? నరేంద్ర రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు డిఆర్డిఎ ప్రాజెక్టు శ్రీధర్ రెడ్డి డిపిఎం నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఇచ్చే ప్రక ృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ప్రక ృతి వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తున్న తీరుతెన్నులను సమీక్షిస్తూ రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో రైతుల అవగాహన కోసం ఐదు మోడల్ ప్రాజెక్టులు ఎంపిక చేయాలని సూచించారు. ఇందులో అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, హాస్టల్, రెండు మహిళా స్వయం సహాయ సంఘాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మోడల్స్ ప్రాజెక్టులు రైతులకు ప్రేరణగా నిలవడంతోపాటు ప్రక ృతి వ్యవసాయ పద్ధతులు మరింత విస్తరించేందుకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, ప్రక ృతి వ్యవసాయం మరింత మెరుగుపరిచే దిశగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# వరిలో కాండం కుళ్ళు మరియు అగ్గి తెగులు నివారణ




**మద్రిపాడు ఫిబ్రవరి 04 పల్లె వెలుగు :** మద్రిపాడు మండలంలోని పొంగూరు , భీమవరం గ్రా మాలలో పొలం పిలు పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్. రామ్మోహన్ తెలియజేశారు, పొంగూరు గ్రామంలో పొగాకు, భీమవరం గ్రామంలో వరి పంటను పరిశీలించారు, ప్రస్తుత వరి పంటలో అగ్గి తెగులు మరియు కాండం కుళ్లు ఉన్నట్లు గుర్తించారు, అగ్గి తెగులు ఆశించినప్పుడు వరి ఆకులపై గోధుమ మచ్చలు ఉండి మధ్యలో బూడిద రంగు కలిగి ఉండి కండె ఆకారంలో ఉంటాయి, క్రమేపి అవి పెద్దవై ఆకులు వ్యాపించి ఎండిపోతాయి, పాలు పోసుకునే దశలో ఆశించినట్లయితే వెన్ను కింద నల్ల నొక్కు లాగా వచ్చి వెన్ను ఎండిపోతుంది. కాండముకుళ్ళు తెగులు ఆశించినప్పుడు ముదురు ఆకులు పసుపు రంగు లో మారి కాండం యొక్క కింది భాగంలో నల్లగా ఏర్పడి పిలకలు ఎండిపోతాయి అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజల్ ఒక ఎకరాకి 120 గ్రాములు లేదా టెబుకొనజోల్ 50% ం 25% ట్రై ఫ్లాక్సిస్ట్రోబిన్ ఒక ఎకరాకి 160 గ్రాములు పిచికారి చేసుకొని నివారించుకోవచ్చు. కాండం కుళ్ళు తెగులు నివారణకు వాలిడా మైసిన్ 400 మిల్లీలీటర్లు పిచికారి చేసుకున్నట్లయితే సరిపోతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వి ఏ ఏ యు. పెంచలయ్య, బి. ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు



# ప్రకృతి వ్యవసాయ పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 04 పల్లె వెలుగు ):** నంద్యాల మండలం పాండురంగాపురంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తున్న రైతుల పొలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మంగళవారం గ్రామంలోని మధుసూదన్ రెడ్డి, కేశవ్ రెడ్డి పొలాలను పరిశీలించి, వారు అవలంబిస్తున్న విధానాలను సమీక్షించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి అనుభవాలను స్వయంగా తెలుసుకున్నారు. రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ, రసాయన రహిత సాగుతో వచ్చిన లాభాలను కలెక్టర్ కు వివరించారు. పాండురంగపురంలోనే న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా తయారు చేస్తున్న ఊరగాయలు, స్నాక్స్ తయారీ కార్యక్రమాలను పరిశీలించారు. స్థానిక తయారీదారులతో మాట్లాడి, వారి ఉత్పత్తుల విస్తరణ, మార్కెట్ అవకాశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాండురంగాపురం సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ చాపిరేవుల గ్రామంలో తేనె సంస్కరణ (హనీ కల్చివేషన్) కార్యకలాపాలను పరిశీలించి, తేనెటీగల పెంపకం మరియు తేనె తయారి ప్రక్రియ గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. "ఇలాంటి చిన్నతరహా పరిశ్రమలను మరింత ప్రోత్సహించి, రైతులకు అదనపు ఆదాయ వనరులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.







# శ్యామలా సమేత భేతేశ్వరుడుకు 15 కేజీల నాగాభరణం సమర్పించిన భక్తులు శ్రీకాంత్ కిరణ్.




**బేతంచెర్ల ఫిబ్రవరి 4 పల్లె వెలుగు** శ్రీ పూదోట లింగావధూత స్వామి వారి ఆశ్రమంలో వెలసిఉన్న శ్రీ శ్యామలా మాతా సమేత భేతేశ్వర స్వామికి మంగళవారం నాడు15 కేజీల పంచలోహ నాగాభరణం ను బేతంచెర్ల మండలం గూటు పల్లె గ్రామ వాసులు శ్రీకాంత్ మరియు కిరణ్ లు కలిసి శ్రీ భేతేశ్వర స్వామి వారికి సమర్పించారు. పూదోట మఠం నిర్వాహక కమిటివారు నాగాభరణం సమర్పించిన భక్తులకుటుంబ సభ్యులందరికీ ఆ పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు సదా ఉండాలని కోరుకున్నారు. శ్యామలా సమేత భేతేశ్వరుడుకు 15 కేజీలపంచ లోహ నాగాభరణం సమర్పణ.



# హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష మరియు రూ. 05 వేలు జరిమాన.

**కర్నూలు జిల్లా పి. డి. జె. కోర్టు తీర్పు వెలువరింపు.**

**గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం.**

**కర్నూలు పల్లె వెలుగు ...** కర్నూలు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షలకై గట్టి చర్యలు చేపట్టారు.

**జరిగిన విషయం....**

**ముద్దాయి నందికొట్కూరు కు చెందిన కురువ రవి**

హత్యకు గురి కాబడిన వ్యక్తి పగిడియాల మండలం, గణాపురం గ్రామమున కు చెందిన కురువ వెంకట రమణ ఇద్దరూ స్నేహితులు. కురువ రవి తన అవసరాల నిమిత్తం వెంకటరమణ వద్ద నుండి రూ. 16 లక్షలు అప్పుగా తీసుకొని ఎన్నిరోజులైన ఇవ్వనందున, వెంకటరమణ తరుచూ అడుగుతున్నందున, ఎలాగైనా వెంకటరమణ ను చంపాలనే ఉద్దేశం తో అతనిని రవి అత్తగారి గ్రామము అయిన రుద్రవరం నకు వస్తే ఇవ్వ వలసిన డబ్బు ఇప్పిస్తాను అని చెప్పగా, సదరు వెంకటరమణను బి. తాండ్రపాడు గ్రామ సమీపములో గల హంద్రీనీవా స ృజల ప్రవంతి కెనాల్ గట్టు దెగ్గరకు పిలుచుకొనిపోయి, ముద్దాయి అయిన రవి తన వద్ద ఉన్న పిడిబాకు తో వెంకటరమణ పై దాడి చేసి హతమార్చినాడు. సదరు ఘటనకు సంబంధించి కురువ వెంకటరమణ తండ్రి అయిన కురువ చంద్రుడు పిర్యాదు మేరకు %జతీ.చీశీ.41/2017 ఖ/o 302, 201 ఖూజ% క్రింద కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ నందు అప్పటి సి.ఐ సి.మహేశ్వర రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. ప్రస్తుత కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ సి.ఐ శ్రీధర్ కేసు కు సంభందించిన సాక్షులను క్రమం తప్పకుండా వాయిదాలకు కోర్టు లో హాజరు అయ్యేలా చూసి ముద్దాయికి శిక్ష పడేలా ప్రయత్నం చేసినారు. అన్ని కోణాల్లో విచారించిన జిల్లా కోర్టు (%ూణజీ, ఖబతీఅశీశీ్ర%) జడ్జి వారు, ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష మరియు రూ. 5 వేలు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.




# అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలి.

## గ్రాడ్యుయేటు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలి

## జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4పల్లె వెలుగు** మంగళవారం జిల్లా కలెక్టరేటు వీడియోకానారేన్స్ నుండి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి, జాతీయ ఉపాధి హామీ పనులు, అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలు ఆధారు నమోదు, రెవెన్యూ సదస్సులు, తదితర 10 అంశాలుపై జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా జిల్లాలో అన్నిమండలాల్లోనీ సంబంధిత అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గ్రాడ్యుయేటు ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, మొహమాటలకు పోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు ప్రాంతాల్లో రాజకీయ పార్టీలు, నేతలకు సంబంధించిన ప్లెక్సీలు, హోర్డింగ్ లు, గోడరాతలను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. ఎటువంటి ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు జరుపకూడదని, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహణకు అలాగే లౌడ్ స్పీకర్లకు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు టాయిలెట్లు తదితర వాటిని ఫోటోలు తీసి యాప్ లో పొందుపరచాలన్నారు. ప్రతి కుటుంబానికి జియో టాకింగు చేయాలని ఏపీలో నివాసం ఉంటున్న వారిని, వేరే రాష్ట్రంలో ఉన్న వారిని గుర్తించాలన్నారు. దీనివలన సంక్షేమ పథకాలకు, ప్రభుత్వ సేవలు అందించుటకు సులభం అవుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పనులు రోజు వారీ వేతనదారుల హాజరును యాప్ లో పొందుపరచాలన్నారు. వేతనదారులను 25 నుండి 50 మంది వరకు గ్రూపులుగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిచోట పనులు జరుగుతూ ఉండాలని, పనులు కల్పించలేదని ఒక్క ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. యంపిడివో ప్రతి పనిని క్షేత్రస్థాయిలో పరిశీలన చెయ్యాలి, కొత్త పనులు గుర్తించాలన్నారు. గోకులం షెడ్లును ఇంకా మొదలు పెట్టని వాటిని వెనువెంటనే ప్రారంభించాలని, రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ షెడ్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. పరిశ్రమలు, ఇతర తరహా వ్యాపారాలను యంయస్ యంఇ సర్వే పూర్తి చేయాలని, జరుగుతున్న సర్వే ప్రతి రోజూ నివేదికలు ఇవ్వాలన్నారు.



జిల్లాలోని అంగన్వాడి పిల్లల ఆధారు నమోదుకు అన్ని చర్యలు తీసుకోవాలాన్నారు. అంగన్వాడి వర్కర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపివోలు అంగన్వాడి కేంద్రములోని పిల్లల తల్లితండ్రులకు తెలియజేసి పిల్లలకు నూటికి నూరుశాతం ఆధారునమోదు చేయించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డా. కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా వార్డు,గ్రామ సచివాలయాల అధికారి వై,దోసిరెడ్డి, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.భానూనాయక్, జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతి రావు డియల్డివో యం.ప్రభాకర రావు,యన్టీఆర్ వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటరు డా.జి.కీర్తికిరణ్, ఏపిడి పి.సుజాత, విద్యుత్తు శాఖ సహాయ ఇంజనీరు పి.పద్మశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాలు అన్ని విభాగాల హెచ్వోడీస్ లతో సమీక్ష సమావేశం





## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**కర్నూలు పల్లె వెలుగు** .. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాలు లో వివిధ విభాగాల %నూణం% తో ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

**ఎన్టీఆర్ వైద్య సేవ:-** ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్య సేవ కు సంబంధించిన కొత్త టార్గెట్లను మరింతగా ఇంక్రీజ్ చేసి ఇంప్లిమెంటేషన్ చేయాలని సంబంధించిన హెచ్చోడిలకు ఆదేశించారు.

**ఈ హాస్పిటల్ :-** ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ లో ఇంప్లిమెంటేషన్ ఇంకా బాగా ఇంప్రూవ్మెంట్ చేయాలన్నారు.

ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ ఫరార్మెన్స్ ప్లాస్టిక్ సర్జరీ విభాగధిపతి కి అభినందించినట్లు తెలిపారు.

**పలు విషయాలపై సమీక్ష** ఆసుపత్రిలో త్వరలో రెండు ఒపి కౌంటర్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు.క్యాజువాలిటీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అందుబాటు ఉండేలా చూసుకోవాలని హెచ్ఓడీలకు ఆదేశించినట్లు తెలిపారు.ఆసుపత్రి నందు రక్త పరిక్షలు అన్నీ పూర్తిగా ఉచితం మరియు ప్రభుత్వ%శీ% నిర్దేశించిన అన్నీ పరిక్షలు అందుబాటులో ఉన్నాయి మరియు పరీక్ష కిట్ల కొరత లేదు అని అన్నారు.వైద్య పరిక్షల విభాగమునకు సంభందించి ఒక అధికారిని (%=మీా%) ప్రత్యేకంగా పర్యవేక్షణకు నియమించుట జరిగినది అని అన్నారు.ఆసుపత్రి పర్యవేక్షకులు వారి అధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం జరిగినది అని అన్నారు. ఆసుపత్రి నందు సగటున ప్రతి రోజూ ల్యాబ్ కు సంబంధించిన 1700 నుండి 2000 సాంపిల్స్ మరియు 6000 నుండి 7000 పరిక్షలు చేయడం జాగుగుతునాయి అని అన్నారు. ఈ కార్యక్రమానికి %ఖవీజ% వైస్ ప్రిన్సిపాల్, డా.రేణుక దేవి, ఆసుపత్రి %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, హెచ్వోడీస్, డా.శ్రీనివాసులు, డా.ఇక్బాల్ హుస్సేన్, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడి,మల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎఫ్ రైస్ నిల్వ జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 4, పల్లె వెలుగు**

జిల్లాలో నిల్వ ఉన్న 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ ను ఫిబ్రవరి 6న బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ 6ఎ కేసులలో సీజ్ చేయబడిన 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) జిల్లాలోని ఉండి యం.యల్.యస్ పాయింట్ నందు నిల్వ చేయడం జరిగిందన్నారు. విచారణ అనంతరం 6ఎ కేసులు ముగియడంతో సీజ్ చేయబడిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కిలో ఒక్కింటికి రూ.20/- చొప్పున ధర నిర?యించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ ఉదయం 11.00 గంటలకు ఉండి ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా రూ.5,000/- ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో హెచ్చు పాటదారునికి సరుకును అప్పగించడం జరుగుతుందన్నారు. వేలం పాట వాయిదా వేయుట, నిలుపుదల చేయుట, పూర్తిగా రద్దు చేయుటకు జిల్లా యంత్రాంగానికి అధికారాలు ఉన్నాయని ఆ ప్రకటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.



# పార్కుల్లో నిర్వహణ లోపిస్తే చర్యలు తప్పవు.





## హెచ్చరించిన తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 పల్లె వెలుగు** తిరుపతి పట్టణాభివ ృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్కుల్లో నిర్వహణ.లోపం కనిపిస్తే సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య హెచ్చరించారు. మంగళవారం తిరుపతి నగరంలో తుడా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైరాగిపట్టెడ లోని బాబు జగజ్జీవన్ రామ్ పార్కు, శ్రీనివాస్ పార్కు, కపిలతీర్థం ఎన్.జి.వో కాలనీలోని పార్కును అధికారులతో కలసి.పరిశీలించారు. ఈ సందఠరేగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తున్న.పార్కులు సుబ్రంగా ఉంచాలని అన్నారు. మరమ్మత్తులకు గురైన ఆట వస్తువులు బాగు చేయాలని అన్నారు. మొక్కలు ఎండి పోకుండా నీరు పెట్టాలని అన్నారు. ఎండిపోయిన మొక్కలు తొలగించి కొత్త మొక్కలు నాటాలని, అలాగే పచ్చిక ఏర్పాటు చేయాలని అన్నారు. వాకర్స్ ప్రతి రోజు పార్కులో నడిచేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పార్కుల నిర్వహణలో లోపం కనిపిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యక్షులు వెంట ఈ.ఈ. రవీంద్ర, ఉద్యానవన శాఖాధికారి మాలతి, తదితరులు ఉన్నారు.





## పిపి కుంట గుడిసవాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి..

### సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా ప్రధమ వార్షికోత్సవ సభ ...

### హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర



**బద్వేల్ ఫిబ్రవరి 04 పల్లె వెలుగు:** ఇల్లు లేని నిరుపేదలు గత ఏడాది 2024 ఫిబ్రవరి 4వ తేదీన పి.పి కుంట పెద్ద భూ భూ పోరాటం నిర్వహించి సంవత్సర కాలం పూర్తి అయిన సందఠరేగా ప్రథమ వార్షికోత్సవ సభను సిపిఐ భూ పోరాట కేంద్రం ఇంచార్జి పివి రమణ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ..... గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో 32 లక్షలు ఇస్తామని గొప్పలు చేస్తే చెప్పుకున్నారు తప్ప ఇంతవరకు ఎక్కడ కూడా పూర్తయ్యాయి ఇళ్లలో చేరిన దాఖలాలు లేవని నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇస్తామని చెప్పి నేడు అడ్డగోలు జీవో తీసుకొచ్చి పూర్తిస్థాయిలో ఎవరికి ఇల్లు లేకపోతే వారికే ఇస్తామని చెబుతున్నారని ఎప్పుడో పది సంవత్సరాలు 15 సంవత్సరాల క్రితం ఒక ఇల్లు ఇచ్చి ఉంటే అది వారి బిడ్డల చదువుల కోసమో పెళ్లిళ్ల కోసమో అమ్ముకొని ఉంటారని కానీ రేషన్ కార్డు ఆధార్ కార్డు ఇల్లు మంజూరైనట్టు నేటికీ చూపిస్తున్నాయని అలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని ఆయన కోరారు ఈ ప్రభుత్వం ఇంటి మంజూరే కాకుండా ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు నిర్మాణం కోసం వెచ్చించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరికి ఇల్లు దక్కి ఉంటే నేడు జనం ఎర్రజెండాను ఆశ్రయించి పెద్ద ఎత్తున తరలివస్తున్నారని ప్రభుత్వ భూముల్లో గుర్తించి చిన్నపాటి గుడిసెలు వేసుకుంటే వారిపై కన్యర చేస్తున్నారని గత ఏడాది కాలం పాటు పి పి కుంట వద్ద నివసిస్తున్న ప్రతి ఒక్కరికి పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు కూడుగూడు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలది కాదా! కనీసం ఈ కూటమి ప్రభుత్వంలో అయిన ఇంటి స్థలం సాగుభూమి ఇవ్వాలని కోరారు ఎర్రజెండా అండన ఏడాదికాలంగా అనేక నిర్బంధాలు



కేసులు గత ప్రభుత్వంలో అధికార పార్టీ నాయకుల వత్తిళ్లు తట్టుకుని నిలబడిన పేద ప్రజలకు కృతజ్ఞతలని నేటి నుంచి ఈ కాలనీ ఏ బి వర్ధన్ నగర్ గా పిలవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య జిల్లా సమితి సభ్యులు పడగే వెంకటరమణ, నల్లి పోగు నాగేశం సిపిఐ పట్టణ కార్యదర్శి పి. బాలు బద్వేల్ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు విజయమ్మ కేశవ శాఖ కార్యదర్శి వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు ఓబులమ్మ లక్ష్మమ్మ కిరణ్ నరసింహ పెంచలయ్య సుబ్బరాయుడు బాల ఓబులేష్ సుప్రజా రమాదేవి బిబి లక్ష్మయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## వీడియో జర్నలిస్టు సురేంద్ర మృతికి సంతాపం.. దహన సంస్కారాలకు 10వేల ఆర్థిక సహాయం



**కర్నూలు పల్లె వెలుగు** ....కర్నూల్ లో ఏబీఎన్ న్యూస్ ఛానల్ లో వీడియో జర్నలిస్టుగా పనిచేస్తున్న సురేంద్ర అలియాస్ చిన్న ఆకస్మికంగా మ ృతి చెందారు. ఉదయం గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మ ృతి చెందాడు. వీడియో జర్నలిస్ట్ మ ృతికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, సంఘం నాయకులు, ముత్తుకూరు గౌడప్ప సంఘం అధ్యక్షుడు జర్నలిస్ట్ సత్యన్న సంతాపం ప్రకటించారు.ఆయన స్వగ ృహం దిన్నెదేవరపాడు గ్రామానికి వెళ్లి సురేంద్ర కుటుంబ సభ్యులను ఓదార్చారు.సురేంద్ర కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.దహన సంస్కారాలకు నక్కలమిట్ట శ్రీనివాసులు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

## ఏబీఎన్ కెమెరామెన్ సురేంద్ర మ ృతికి సంతాపం తెలిపిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు** ..ఉమ్మడి కర్నూలు జిల్లా ఏబీఎన్ న్యూస్ చానెల్ స్టాఫ్ కెమెరామెన్ సురేంద్ర బాబు (చిన్న) గుండె పోటుతో మ ృతి చెందండం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు తీవ్ర ది(గ్రారేతి వ్యక్తం చేశారు.. కేంద్ర బడ్జెట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఆయన సురేంద్ర మ ృతి విషయాన్ని తెలుసుకుని సంతాపం తెలిపారు...చిన్న వయసులోనే సురేంద్ర గుండె పోటుతో మ ృతి చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు...సురేంద్ర కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్న ఎం.పి.. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు..

## జిల్లా ఎస్పీని కలిసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు** ....కర్నూలు జిల్లా నూతన ఎస్పీ గా భాద్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్ ఐపియస్ ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి

అనంతరం జిల్లాలోని సమస్యలను జిల్లా ఎస్పీ కి తెలియజేశారు.

## బేతంచెర్ల సీఐని కమిషనర్ ను కలిసిన ముస్లిం కమిటీ నాయకులు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 4 పల్లె వెలుగు** . బేతంచెర్ల ముస్లిం నూతన కమిటీ నాయకులు మంగళవారం నాడు బేతంచర్ల పట్టణంలోని సీ.ఐ వెంకటేశ్వరరావును, నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ ను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందఠరేగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ బేతంచర్ల పట్టణంలోని కొలుములపల్లె రహదారిలో ఉన్న ఈద్గాకు కాంపౌండ్ సరిగా లేదని, అదేవిధంగా లైట్లను ఏర్పాటు చేయాలని, రంజాన్ నెల ప్రారంభం అవుతుండడంతో మసీదుల వద్ద ఉపవాస దీక్షలో ఉన్నవారికి అన్నదాన కార్యక్రమం చేస్తారని, అందులో భాగంగా మసీదు వద్ద చెత్త కుండీలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలనిబేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ముస్లిం కమిటీ ప్రసిడెంట్ ఖాజా హుస్సేన్, వైస్ ప్రసిడెంట్ వల్లి బాషా,కమిటి సభ్యులు కరిముల్లా, జుబేర్, సలాం, విలేఖరి దస్తగిరి, షేక్షా, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి.. మండల బిజెపి

### - మద్దూరు గ్రామంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం

### - బిజెపి గ్రామ నాయకులు హేమచంద్ర, ఆవులయ్య ఆధ్వర్యంలో.

**పాములపాడు ఫిబ్రవరి 4పల్లె వెలుగు** . పాములపాడు మండలంలోని మద్దూరు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్ అధ్యక్షతన మద్దూరు గ్రామ నాయకులు హేమచంద్ర, ఆవులయ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కావాలంటే బిజెపి సభ్యత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామాన బిజెపి సభ్యత్వ నమోదు జోరుగా జరగాలని. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన పరిష్కరించుటకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని, ఆర్థికంగా, సామాజికంగా ఎదుగు దలకు ఎల్లప్పుడు ముందుంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా కార్యక ర్తలు పార్టీకి కట్టుబడి ఉండాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటింటికి చేరే వేసే విధంగా కార్య కర్త పనిచేయాలని,పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.



# వారపు సంతకు వెళ్లాలంటేనే ప్రాణభయం





### రోడ్డు ప్రక్కనే సొంత మార్కెట్ వాహనాల రాకపోగాలకు అంతరాయం ప్రాణభయంతో సంత చేసుకుంటున్న ప్రజలు

**దొర్నిపాడు ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ఆర్ అండ్ బి రహదారి పక్కనే సంత మార్కెట్ ఏర్పాటు చేయడంతో సంతకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటే ప్రాణభయంతో ప్రజలు ఉన్నారు రోడ్డుపై వెళ్లే భారీ వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రజలు సంతచేసుకుంటున్నారు సంత చేసుకోవడానికి దొర్నిపాడుమండలంలోని చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఆటోలు ద్విచక్ర వాహనాల్లో రావడంతో వాహనాలు పెట్టుకోవడానికి స్థలం లేక రోడ్డు ప్రక్కనే ఉంచడంతో ఇటు ప్రజలకు అటు భారీ వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది కనీసం వారంలో ఒక రోజు జరిగే సంతరోజైనా పోలీసు వారు అక్కడ ఉండి ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తే ప్రమాదాలు జరగవని ప్రజలు అంటున్నారు ప్రతి సంవత్సరం సంత మార్కెటు వేలం పాటలో సుమారు 4, లక్షల నుండి5 లక్షల వరకు వస్తుంది మండల అధికారులు పంచాయతీ అధికారులు సంత కుకొచ్చే ప్రజలకు సరైన వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు సంతకు వచ్చే వాహనాలను సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ స్థలంలో అధికారులు పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# పించను బదిలీ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి: టిడిపి




**పాములపాడు ఫిబ్రవరి 4 పల్లె వెలుగు** మండల కేంద్రమైన పాములపాడులో ఏర్పాటుచేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ద% తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువ నాయకులు కురువ.రమేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల సామాజిక పెన్షన్లను ఒక చోట నుండి మరోచోటికి మార్చుకునే బదిలీ ఆప్షన్ ఓపెన్ అయిందన్నారు.

ఈసందరరేగా ప్రభుత్వ టెలికం అడ్వైజరి కమిటీ మెంబర్ %ద% టిడిపి నియోజకవర్గ యువ నాయకులు కురువ.రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకే మండలంలోని, ఒక సచివాలయం నుండి మరొక సచివాలయానికి, ఒకే జిల్లాలోని ఒక మండలం నుండి మరో మండలానికి, రాష్ట్రంలో ఒక జిల్లా నుండి మరో జిల్లాకు పింఛను ట్రాన్స్ఫర్ చేసుకొనే పెన్షన్ బదిలీ చేసుకోవడానికి ఆప్షన్ ఇప్పుడు ఓపెన్ అయిందన్నారు. ఎవరైనా పింఛనుదారులు పెన్షన్ ట్రాన్స్ఫర్ చేసుకోవాలి అంటే ఎక్కడికి ట్రాన్స్ఫర్ చేసుకోవాలో ఆ సచివాలయం పేరు, సచివాలయం కోడు , సచివాలయం మండలం, జిల్లాను ప్రస్తుతం పెన్షన్ తీసుకుంటున్న సచివాలయంలో ఉన్నటువంటి వెలేఫేర్ అధికారులకు తెలియజేసినట్లయితే పింఛను ట్రాన్స్ఫర్ చేస్తారనీ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు

# పలు గ్రామాలలో పర్యటించిన పొగాకు కంపెనీ మిత్ర బృందం



**మద్దిపాడు ఫిబ్రవరి 04 పల్లె వెలుగు** : పొగాకు బోర్డు మరియు పొగాకు కంపెనీ ప్రతినిధులతో కూడిన రైతు మిత్ర బృందం మంగళవారం డి. సి.పల్లి పొగాకు బోర్డు పరిధిలోని జలయ్య నగరం, ముస్తాపురం, నెల్లూరు పాలెం, రావులకొల్లు, డి. సి.పల్లి గ్రామాలను సందర్శించి పొగాకు పంటను మరియు పొగాకు క్యూరింగ్ ను పరిశీలించి రైతులకు తగిన సూచనలను తెలియచేశారు. ఈ కార్యక్రమం లో పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి. రాజశేఖర్,కందుకూరు వేలం కేంద్రం యస్. జి. ఒ శివకుమార్. ఫీల్డ్ ఆఫీసర్ ఆద్దర్ష్, ఐ. టి. సి ప్రతినిధి వెంకటరావు మరియు జి. పి. ఐ ప్రతినిధి శ్రీనివాసరావు పాల్గొన్నారు. రైతులకు సూచనలు అందిస్తూ ప్రపంచ వ్యాప్తంగా పొగాకు ఎక్కువగా పండించటం జరిగిందని, అలాగే మన రాష్ట్రమంతా పొగాకు సాగు డిమాండు కన్నా ఎక్కువగా పెరిగిందని, దీనివలన ధరలు ఆశించినంత లేకపోవచ్చని,కావున ఇప్పటికీ కూడా పొగాకు నాటాలనుకునే రైతులు మానుకోవాలని,ఇంకుడు నాటే పొగాకు నాణ్యత రాధని ,నాణ్యత లేని పొగాకును పండించడం వలన నష్టాలు వచ్చే ప్రమాదం ఉందని తెలియచేశారు.అలాగే రైతులు మంచి నాణ్యత ఉన్న పొగాకు పండించాల్సిందని,దానికి కావలసిన మంచి వ్యవసాయ పద్ధతులు అన్ని పాటించాలని అనగా మంచి నారును ఎన్నుకోవటం, డిసెంబరు లోపు నాట్లు వేయటం, నత్రజనికి సంబందించిన ఎరువులు మోతాదుకు మించి వేయకపోవడం,పొటాష్ కి సంబంధించిన ఎరువులు తప్పనిసరిగా వేయటం,అవసరం మేరకే పురుగు మందులు తగిన మొదదులో మాత్రమే వాడటం,కలుపు లేకుండా అంతర సేద్యలు చేసుకోవటం,మంచి పక్వానికి వచ్చిన ఆకులని మాత్రమే రేల్చడం,పండిపోయిన ఆకులని వదిలేయటం, బారన్లలో వెయ్యి కర్రలు లోపు పెట్టి ఓవర్ లోడ్ కాకుండా చూడటం,బారన్ ఫైర్ ఆక్సిడెన్ట్ కాకుండా ఇసుక జాలరును అమర్చడం, క్యూరోమీటర్ ను వాడటం, బారన్ నుండి దించిన కర్రలను పందిళ్ల కింద పెట్టడం,మండేలు చిన్నవిగా వేసుకోవటం,పొగాకును కింద వేయకుండా తార్పల్ పట్టలు పైన వేయటం వంటి పద్ధతులు పాటించటం వలన మంచి నాణ్యమైన పొగాకు పండించవచ్చని తెలియ చేసారు. కొన్ని పొలాలలో పొగాకు మల్లె ఉందని ,దీనికి వచ్చే పంట కాలంలో పొగాకు వేయకుండా నువ్వు వంటి పంటలతో పంట మార్పిడి చెయ్యాలని , లేకుంటే పొగాకు మల్లెను నియంత్రించలేమని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది మరియు పొగాకు రైతులు పాల్గొన్నారు.

# పశుగ్రాసానికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

### -10 ఎకరాల్లో పూర్తిగా కాలిపోయిన వరి గడ్డి

### -పశువులకు తినేందుకు గడ్డి లేదని వాపోతున్న రైతులు



**కొత్తపల్లి: పల్లె వెలుగు** : ఖరీఫ్ సీజన్ పూర్తికావడంతో కోతలు కోసుకున్న వరిగడ్డిని రైతులు పశువుల మేతకోసమని పొలాల్లోని ఉంచారు. అయితే ఆ పశుగ్రాసానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టిన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెలితే మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ పొలిమేరలోని చాకలిగి గడ్డలు పొలాల్లో రైతులు ఖరీఫ్లో కోతకోసుకున్న వరి గడ్డిని పొలాల్లోనే గుట్టలు వేసుకొని పశువుల మేతకోసం ఉంచుకున్నారు.వాటిని ఇంటికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా సోమవారం మధ్యాహ్నం సమయంలో పొలాల్లో ఎవ్వరులేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డికి నిప్పుపెట్టారు. దీంతో గ్రామానికి చెందిన డి.శివనాగిరెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, మాదిగ రాజన్న, ప్రతాప్రెడ్డిలతో పాటు కొక్కెరంచ నాగరత్నం, సంకిరేణిపల్లె ఓబులేసులు పశువులకోసం కొనుగోలు చేసిపెట్టినది సుమారు 10 ఎకరాల వరిగడ్డి బుడిదపాలు అయిందని రైతులు వాపోతున్నారు. కాగా అటువైపుగా వెలుతున్న కొందరు రైతులు చూసి మంటలను అదుపుచేయడంతో ఇతర పొలాల్లో ఉన్న గడ్డి మిగిలిందని రైతులు తెలుపుతున్నారు. కనీసం పశువులకు తినేందుకు కూడా గడ్డిలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన గోడ పత్రికను ఆవిష్కరించిన :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి4 పల్లె వెలుగు**

పిల్లలు ఫిబ్రవరి 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన గోడపత్రికను జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 10న అంగన్వాడి, పాఠశాలలు, కళాశాలల పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి (డి వార్మింగ్ మాత్రలు) మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 10న జిల్లాలోని అన్ని అంగన్వాడి, పాఠశాలలు, కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల పిల్లలు నీరసంగా ఉంటారని శారీరక మానసిక ఎదుగుదలకు ఆటంకంగా ఉంటుందన్నారు. నులి పురుగుల నుండి రక్షణకు సురక్షితమైన మంచినీరు త్రాగడం, భోజనానికి ముందు భోజనం తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం చేయాలన్నారు. జాతీయ నులిపురుగుల కార్యక్రమం రోజున డీ వార్మింగ్ మాత్రలను తీసుకోక పోతే ఫిబ్రవరి 17న నిర్వహించే మ్యాప్ ఆఫ్ రోజున తప్పని సరిగా ఇప్పించాలని అన్నారు. జిల్లాలో 3 లక్షల 61 వేల 272 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని లక్ష్యంగా నిర?యించడం జరిగిందని, 4 లక్షల మాత్రలు స్టాకు సిద్ధంగా ఉందని పిల్లలకు మాత్రలు అందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కోరారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్రీయ భాల సురక్ష కో-ఆర్డినేటరు బి.భావన, ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.భాను నాయక్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటరు డా.జి. కీర్తి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పంటమార్పిడితో అధిక దిగుబడులు సాధ్యం



**కొత్తపల్లి: పల్లె వెలుగు** పంటల సాగులో రైతులు పంటమార్పిడి విధానం పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధ్యం అవుతాయని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం వ్యవసాయాధికారి హేమలత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శివపురం, పెద్దగుమ్మడాపురం గ్రామాలలో మినుము, కంది, పొగాకు పొలాల్లో ఏఓ మహేష్ ఆధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంటలు సాగుచేసుకొనే టప్పుడు తప్పకుండా పంటమార్పిడి విధానం పాటించాలన్నారు. దీంతో అధిక దిగుబడులు సాధించడంతో పాటుగా భూమి ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారణ చుకోవచ్చున్నారు. ఖరీఫ్ సీజన్లో వేసిన పంట రకాలను రబీసీజన్లో వేసుకోకూడదన్నారు. రబీసీజన్ లో ప్రస్తుతం సాగుచేసుకొన్న పంటల్లో తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ నందు కంది సాగుచేసిన రైతులు కొనుగోలుకై రైతుసేవా కేంద్రాల నందు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. రబీ సీజన్లో పంటలు సాగు చేసిన రైతులందరూ ఈకేవైసీ చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో గుమ్మడాపురం సర్పంచ నక్కా విజయ్ కుమార్ రెవెన్యూశాఖ సీనియర్ అసిస్టెంట్ సుందర రాజు, రైతుసేవా కేంద్రం సిబ్బంది శివమ్మ భాయి. మౌనిక, రైతులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ కాలనీలల్లోని దళితుల సమస్యలను గుర్తించండి







### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 04 .పల్లె వెలుగు** :ఎస్సీ ఎస్టీ కాలనీలో నూతనంగా ఎంపికైన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సందర్శించి షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతులు, అణగారిన వర్గాల ప్రజలపై దాడులు, అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం, పరిహార చెల్లింపు తదితర సమస్యలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, నాగ నవీన్, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం అందించడంతోపాటు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ కాలనీలలో కమిటీ సభ్యులు సందర్శించి దళితుల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా పేద దళిత వర్గాలకు రుణాలు అందించడంలో ప్రభుత్వం ఇటీవలనే నిధులు మంజూరు చేసిందని ఆసక్తిగల నిరుద్యోగ యువత స్వయం ఉపాధి రుణాలు పొందేందుకు కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. గత సమావేశంలో సూచించిన 17 కేసులకు సంబంధించిన కేసుల వివరాలను క్షుణ?ంగా అధ్యయనం చేయాలన్నారు. కమిటీ సభ్యులు తమ పరిధిలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో టాయిలెట్లు, త్రాగునీరు, ఇతర మౌలిక వసతులపై సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. కమ్యూనిటీ భవన నిర్మాణాల స్థలాలలో పిల్లలకు ఉపయోగపడే వాటిపై ద ృష్టి పెట్టాలన్నారు. 2022 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2024 వరకు 232 కేసులు ఎఫ్ఐఆర్ నమోదు కాగా 380 మంది బాధితులకు సంబంధించి 5.19 కోట్ల రూపాయలను పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. అలాగే అక్టోబర్ 2024 నుండి డిసెంబర్ 2024 వరకు 40 కేసులు నమోదు కాగా 60 మంది బాధితులకు 63 లక్షల రూపాయలను పంపిణీ చేశామని కలెక్టర్ కమిటీ సభ్యులకు వివరించారు. ఇంకా 21 కేసులకు సంబంధించి కోటి రూపాయల పరిహార ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణంలో బొమ్మల సత్రం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చుట్టూ సుందరీకరణ, మున్సిపల్ టౌన్ హాల్ లేదా చిన్న చెరువు కట్ట ప్రదేశాలలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు నిర?యం తీసుకొని ప్రతిపాదనలు వారంలోగా ఇవ్వాలని కమిటీ సభ్యులను సూచించారు.జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులను దాదాపుగా క్లియర్ చేశామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులు, ఇందుకు సంబంధించిన సాక్షులను కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తూ నిజమైన కేసులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిజ నిర్ధారణ కేసులకు శిక్ష పడితే నేరాలు తగ్గుముఖం పడతాయని ఎస్పీ తెలిపారు.

**సఫాయికర్మాచార్యుల సమస్యలను పరిష్కరిస్తాం** సఫాయి కర్మచారులకు జీతభత్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. చెల్లిస్తున్న జీతాలలో ప్రావిడెంట్ ఫండ్ పోను చెల్లిస్తున్న జీతభత్యాల స్లిప్పులను కర్మచారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ, ఆస్పత్రులు, దేవాలయాలలో సఫాయి కర్మచార్యులు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫ్రూల, తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞానమే అమృతం- దానికోసం నిరంతరం శోధించాలి






## -కమలానంద భారతి స్వామీజీ విద్యార్థులకు అనుగ్రహ భాషణం

కర్నూలు. ఫిబ్రవరి 04 . పల్లె వెలుగు ):విద్య అంటే కేవలం ఉపాధి కోసమే కాకుండా, సమాజహితానికి ఉపయోగపడే జ్ఞాన సముపార్జన చేయాలని గన్నవరం భువనేశ్వరి పీఠం పీఠాధిపతులు కమలానంద భారతి స్వామీజీ విద్యార్థులకు అనుగ్రహ భాషణం చేశారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇండస్ - మాంటిస్సోరి పాఠశాలల క్రీడా ప్రాంగణంలో దాదాపు మూడు వేల మంది విద్యార్థులతో సామూహిక నమస్కారములు అత్యంత శ్రద్ధా భక్తులతో నిర్వహించారు. ఈ సందరరేగా పూజ్య స్వామీజీ విద్యార్థులకు అవసరమైన అనేక విషయాలను ఉటంకించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి -ఇండస్ పాఠశాలల కరెస్పాండెంట్ కె.ఎన్.వి. రాజశేఖర్, మాంటే - మైన్స్ ఇంటర్నేషనల్ పాఠశాలల కరెస్పాండెంట్ డాక్టర్ కె.ఎన్.వి. గాయిని రాజశేఖర్, ఇండస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనాక్షి విల్సన్, ఇండస్ కార్య నిర్వాహక అధ్యక్షులు విల్సన్ అగస్టిన్, ప్రధానోపాధ్యాయిని కిరణ్మయి, సి.బి.ఎస్.సి. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, యోగా మాష్టర్ పి. శ్రీనివాసులు, గోదా గోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, పాలాది సుబ్రహ్మణ్యం, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





# ఫిబ్రవరి 10 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం





## 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చూడాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలుపల్లె వెలుగు ...విద్యార్థులందరూ తప్పనిసరిగా నులి పురుగులు నివారించే అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమంలో భాగంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందరరేగా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందరరేగా 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని సంబంధిత విద్యాశాఖల అధికారులు, ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..1886 అంగన్వాడీ కేంద్రాలు, 2231 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 103 జూనియర్ కళాశాలలు, 22 ఐటిఐ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కూడా వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.. ఫిబ్రవరి 10 వ తేదీన మండల స్పెషల్ ఆఫీసర్లు, మునిసిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1సం. నుండి 19 సం.ల లోపు చిన్నారులకు, విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల ఉన్న వారికి ఒక మాత్ర వేసుకోవాలన్నారు. నులిపురుగులు శరీరంలో ఉండడం వల్ల చదువులో ఏకాగ్రత లోపించడం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు తీసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా ద ృఢంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అల్బెండజోల్ మాత్రలను పిల్లలకు పంపిణీ జరుగుతుందని, ఒక వేళ ఈ రోజున మాత్రలు వేసుకోని పక్షంలో వారికి మళ్ళీ మాప్ అప్ కార్యక్రమం ద్వారా ఈనెల 17వ తేదీన అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు .కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేయడం మనందరి బాధ్యత.

### డిటిసి ఎస్ శాంత కుమారి,

కర్నూలు పల్లె వెలుగు .....కర్నూల్ నగరంలోని 36 వ, జాతీయ రోడ్డు మాసోత్సవాలు 19 వ, రోజు కొనసాగుతున్నాయి, (%+ూాణ ాూాపీూా=×ూాచీ%) అనే కార్యక్రమాన్ని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆధ్వర్యంలో మంగళవారం మెడికవర్ హాస్పిటల్ లో, రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ హాజరయ్యారు, ఈ సందరరేగా అంటే ఆపదలో ఉన్న వ్యక్తికి సహాయం చేసే వ్యక్తి అనే అంశంపై ఆర్టీవో ఎల్ భారత్ చవాన్ మాట్లాడుతూ, డాక్టర్లకు హాస్పిటల్లో ఉన్న రోగుల బంధువులకు వివరించారు, అవి ఏమనగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సంఘటన స్థలంలో ఉన్న ఎవరైనా సరే సహాయకుడు బాధ్యతగా అంబులెన్స్ ను పిలిపించి హాస్పిటల్ కు తరలించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారి ప్రమాదాల్లో గంటకు ఒకరు చొప్పున బలి అవుతున్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినపుడు, ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి, మరియు మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో సంచరిస్తున్న వారెవరైనా బాధితులకు సహాయం చేసి హాస్పిటల్ కు తీసుకువెళ్ళటానికి సంకోచిస్తారు. సహాయం చేసిన వారిని కూడా మెడికో లీగల్ కేసులో భాగంగా పోలీసులు, హాస్పిటల్ సిబ్బంది ఇబ్బంది పెడతారనే భయంతో చాలా మంది సహాయం చేయడానికి కూడా సంకోచిస్తారు. రహదారి ప్రమాదాల్లో సహాయం చేసే వారికి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వం నూతన చట్టం తెచ్చిందని ఆర్టీవో అన్నారు, రహదారి ప్రమాద బాదితులకు సహాయకారిగా వచ్చిన వ్యక్తిని హాస్పిటల్ సిబ్బంది వేధించకూడదు. బాధితుడిని అడ్మిట్ చేసుకోవాలి గాని, సహాయకుని గుర్తింపుగాని, చిరునామా గాని అడిగి వేధించకూడదని డాక్టర్లకు తెలిపారు. పోలీసు స్టేషన్లో కూడా కేసు విషయంలో సహాయకారిని ఏ విధమైన ఇబ్బందికరమైన ప్రశ్నలు అడగకూడదు. వారి సాక్ష్యం కోసం బలవంతం చేయకూడదన్నారు తప్పని పరిస్థితుల్లో సాక్ష్యం కోసం స్వయంగా ముందుకు వచ్చిన సహాయకారిని సంబంధిత కోర్టు విచారణ ఒక రోజులోనే ముగించాలి. రెండవసారి పిలవకూడదు. రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేసిన వ్యక్తులకు గౌరవ సూచకంగా రూ. 5000/- మించకుండా పారితోషికం జిల్లా కలెక్టర్ మంజూరు చేయవచ్చు. వారి సేవలను గుర్తిస్తూ వారికి ఒక యోగ్యతా పత్రం కూడా ఇస్తారన్నారు.

**పైన పేర్కొన్న చట్టాలను అమలుపరచడం ఒక బాధ్యతగా ఈ హాస్పిటల్ యాజమాన్యం గుర్తిస్తుంది.** బాధితునికి సహాయం చేయడంలో సహాయకారి (%+ూాణ ాూాపీూా=×ూాచీ%) సేవలను సహ ృదయంతో ౨ సహాయకారిని ఇబ్బందికి గురి చేయకుండా బాధితునికి సహాయ చర్యలు వెంటనే చేపడతాం ఈ కార్యక్రమంలో కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్ ఎంవిఐ లు కే రవీంద్ర కుమార్, ఎం వి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఎంవిఐ లు వి బాబు కిషోర్, ఎన్ గణేష్ బాబు, డాక్టర్లు సునీల్ యాదవ్ టీవీ, హెచ్ ఓ డి ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్, మెడికవర్ హాస్పిటల్, డాక్టర్ జేషాన్ అహమ్మద్ రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్, ఆర్టిఏ కానిస్టేబులు, విజయ భాస్కర్, చలపతి, హొంగార్డులు, మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకుడు మరియు సిబ్బంది, రోగుల బంధువులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.








## బేతంచెర్ల మండలం లో సోలార్ భూముల పరిశీలన.



బేతంచెర్ల ఫిబ్రవరి 4 పల్లె వెలుగు . బేతంచెర్ల మండలం ఎం పెండెకల్, కొలుముల పల్లె, ముద్ద వరం గూటుపల్లె గ్రామాల లోని పొలాలలో ప్రభుత్వం సోలార్ పవర్ తో విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయుటకు బేతంచెర్ల మండల తహసీల్దార్ ప్రకాష్ బాబు మరియు బేతంచెర్ల విధ్యుత్ ఎడి మధు సూధన్ రెడ్డి మంగళవారం నాడు పొలాలను పరిశీలించారు వారి వెంట రెవెన్యూ సిబ్బంది మరియు విధ్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎస్.రంగాపురం లో పంట కోత ప్రయోగం



బేతంచెర్ల ఫిబ్రవరి 4 పల్లె వెలుగు బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామంలో శనగ పంట లో,పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఈ పంట కోత ప్రయోగం కు డోన్ ఎడిఎ అశోక్ వర్ధన్ రెడ్డి సూపర్విషన్ చేశారు .ఆ తరువాత అంబాపురం గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది, రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి, అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమం లోబేతంచెర్ల మండల వ్యవసాయాధికారి జి. కిరణ్ కుమార్ ఎఈవోలు మహమ్మద్, బెన్నీ రాజు అగ్రికల్చర్ అసిస్టెంట్ లు భారతి , సుధాకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారని ఎవో కిరణ్ కుమార్ తెలిపారు.



## ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

### 9ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### పారిపోయిన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు



తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 పల్లె వెలుగు వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 9ఎర్రచందనం దుంగలను ఎర్ర చందనం టాస్క్ ఫోర్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకంలో ఆర్ఐ (ఆపరేషన్స్) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ కేవిస్కే లింగాధర్ టీమ్ స్థానిక ఎఫ్బీఒ జి అనిల్ కుమార్ తో కలసి, సోమవారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. వీరు ఆ ప్రాంతంలోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళుతూ మంగళవారం ఉదయం వీరబల్లి మండలం జరికోన వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించినా ఖాతరు చేయకపోవడంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. కాగా వారిలో కొందరు పారిపోగా వెంబడించి ఆరుగురిని పట్టుకోగలిగారు. ఆ ప్రాంతంలో వెతుకగా 9ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి, దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. పారి పోయిన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు ఈ కేసును నమోదు చేసుకున్న ఎస్ఐ ఎండీ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యా ప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వీ శ్రీనివాస రెడ్డి, ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల లక్ష్యాల్లో ప్రజలకు మేలు చేసే అంశాలను చేర్చండి

## ప్రభుత్వ పథకాలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు వీలుగా రుణ మేళా ఏర్పాటు చేయండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ...వంద రోజుల లక్ష్యాల్లో శాఖాపరమైన అంశాలనే కాకుండా వినూత్నంగా ఆలోచించి ప్రజలకు మేలు చేసే అంశాలను కూడా చేర్చాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మూడవ విడత వంద రోజుల లక్ష్యాల పురోగతిపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల వంద రోజుల లక్ష్యాలను అన్ని శాఖలు పురోగతి సాధించాయని కలెక్టర్ అధికారులను అభినందించారు. అదే స్ఫూర్తితో మూడవ విడత 100 రోజుల లక్ష్యాలను కూడా సాధించాలని కలెక్టర్ సూచించారు..సమీక్షలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యాన, ఏపీ ఎం ఐ పి శాఖల అధికారులు మార్కెటింగ్ సౌకర్యాల ఏర్పాటు, స్టోరేజ్ పాయింట్స్ , వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌకర్యాలను పెంచేలా తగిన ప్రతిపాదనలను వారం లోపు అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందు కోసం నాబార్డ్, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.. ఐఐఐటిడిఎం సహకారంతో తక్కువ ఖర్చుతో రైతులకు పనిముట్లు ఇవ్వడం, తదితర అంశాలను పరిశీలించాలన్నారు.. రైతులతో %ఖీూ% గ్రూపులను ఏర్పాటు చేయాలని, రూరల్ హాట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. వాటి ఏర్పాటుకు కావలసిన భూమి కేటాయింపు కు ఆర్డీఓలు, డిఆర్ఓ తో చర్చించాలని కలెక్టర్ ఆదేశించారు. మత్స్య శాఖకు సంబంధించి లబ్ధిదారులకు 3 వీలర్స్, డొమెస్టిక్ మార్కెటింగ్ యూనిట్ల మంజూరు పై ద ృష్టి పెట్టాలని కలెక్టర్ జిల్లా మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖకు సంబంధించి మార్కెట్ ఫీజు వసూళ్లు మాత్రమే వంద రోజుల లక్ష్యాల్లో ఉన్నాయని, వ్యవసాయ మార్కెట్లలో సౌకర్యాల ఏర్పాటును కూడా లక్ష్యాల్లో కి చేర్చాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ఎమ్మిగనూరు లో రైతు బజార్ ఏర్పాటు లో జాప్యంపై కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు. భూ సమస్యలు ఉంటే సబ్ కలెక్టర్ తో చర్చించాలన్నారు వారంలోపు ఏంశాన్ని పరిష్కరించాలని కలెక్టర్ మార్కెటింగ్ ఎడిని ఆదేశించారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుపై కలెక్టర్ ఏపీఎంఐపి పీడీని ఆరా తీశారు..ఆమోదం కొరకు ఫైల్ సెక్రెటరీ దగ్గర ఉందని ఆమె తెలుపగా, ఫైల్ వివరాలను ఇవ్వాలని కలెక్టర్ పిడి ని ఆదేశించారు..పశు సంవర్ధక శాఖకు సంబంధించి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం కింద యూనిట్స్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. 13 వ తేదీన జరిగే బ్యాంకర్స్ మీటింగ్లో ఈ అంశాన్ని అజెండాగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. అన్ని బ్యాంకులు, అన్ని శాఖల అధికారులతో స్కీమ్ ల వారీగా అక్కడికక్కడే రుణాలు మంజూరు చేసేలా పెద్ద ఎత్తున రుణ మేళా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. నిరుద్యోగ యువత, ఎంటర్ప్రెన్యూర్స్ కి ఉపయోగపడేలా అన్ని ప్రభుత్వ పథకాల వివరాలతో ఒక బుక్ లెట్ ను కూడా తయారు చేయించాలని కలెక్టర్ ఎల్డీఎంను ఆదేశించారు. నాబార్డ్ నిధులతో చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు.సామర్థ్యం ఉన్న స్వయం సహాయక సంఘ మహిళలకు లు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నారని, వారికి ఏపీఐఐసీ భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఎ ఏపీఐఐసి అధికారులను ఆదేశించారు.. వందరోజుల లక్ష్యాల్లో భాగంగా పరిశ్రమల శాఖ, ఫ్యాక్టరీల ద్వారా ఉపాధి పొందిన వివరాల డేటాను తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని ఆదేశించారు.. అలాగే కర్నూలు నగరంలో మార్టులు, షాపుల ద్వారా ఉపాధి పొందిన వారి డేటాను సేకరించాలని మున్సిపల్ కమిషనర్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు.ఎం ఎస్ ఎం ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, కర్నూలు రూరల్, అర్బన్ మండలాల్లో ఎక్కువగా పెండింగ్ ఉందని, వీటిని త్వరగా చేయించాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి మూడు నెలల లోపు అన్ని స్కూళ్లను విజిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.. 8,9, 10 తరగతులకు సంబంధించిన విద్యార్థులకు బెస్ట్ టీచర్స్ తో వివిధ బోధనా



పద్ధతుల ద్వారా పాఠాలు చెప్పే వీడియో లను తయారు చేయించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.వీటిని యూట్యూబ్లో అప్లోడ్ చేసి విద్యార్థులకు చూపించాలని సూచించారు..వచ్చే హాలీడేస్ లో ఈ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..సోషల్ వెలేూర్ బిసి వెలేూర్ హాస్టల్ లలో త్వరితగతిన మరమ్మతులను పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. మంజూరు చేసిన నిధులను పూర్తిగా వినియోగించుకునేలా,మార్చి లోపు పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. పోషన్ ట్రాకర్ లో డేటాను తప్పనిసరిగా అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు.. ఈ అంశంపై సిడిపిఓ లకు, సూపర్వైజర్లకు తగిన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.. నగరంలో గ్రీనరీ పెంచే విధంగా ప్లాంటేషన్ చేపట్టాలని , ఇందు కోసం అటవీశాఖ నుంచి మొక్కలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.శివారు ప్రాంతాల్లో కూడా ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. గూడూరు మున్సిపాలిటీలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, చెత్తను తొలగించి క్లీన్ చేయించాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు..వచ్చే మూడు నెలల్లో పూర్తయిన అన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఫంక్షన్ లోకి వచ్చేటట్లు చూడాలని డిపిఓను ఆదేశించారు.. టిడ్ కో ఇళ్లకు సంబంధించి ఏ ఏ మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి, ఎంత బడ్జెట్ అవసరం, లబ్ధిదారులకు ఇల్లను స్వాధీనం చేసే అంశాలపై పూర్తి నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ టిడ్ కో అధికారిని ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిఐఐ బృందంతో వాతావరణ మార్పులు చేపట్టవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 పల్లె వెలుగు** జిల్లాలో విపత్తులను ఎదుర్కోవడానికి వినూత్న సమాచారాన్ని క్రోడీకరించి నివేదికను సమర్పించాలని సిఐఐ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు పశ్చిమగోదావరిజిల్లాలోని వాతావరణ మార్పులు, చేపట్టవలసిన చర్యలు, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడానికి మంగళవారం జిల్లాకు వచ్చిన సిఐఐ (కానొడేరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) బ ృందం తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశమై కొంత సమయం చర్చించారు. సీఐఐ బ ృందం వాతావరణంలో మార్పులు, వాతావరణ కాలుష్యం, పర్యావరణం, సస్టైనబులిటీ, అగ్రికల్చర్ అండ్ వాటర్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై అధ్యయనం చేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో తుఫానులు, గోదావరి, ఎర్ర కాలువకు వరద నీరు కారణంగా ఎనమదుర్రు డ్రైన్ ద్వారా నందమూరి అక్విడెక్ట్ నుండి జిల్లాలోని డ్రైన్ లకు పెద్ద ఎత్తున నీరు చేరడం, అలాగే ఉప్పుటేరు సముద్రంలో కలిసే ప్రాంతంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాతావరణ పరిస్థితులు, త్రాగునీటి వనరుల కలుషితం, విదేశాలకు వలసలు, తదితర అంశాలపై వివరించారు. జిల్లాలో ప్రధానంగా వరి సాగు, ఆక్వాకల్చర్, వాటి అనుబంధ కంపెనీలు ఉన్నాయని తెలిపారు. గోదావరి వెస్టన్ డెల్టా కింద కాలువలు సుమారు 2 వేల కిలో మీటర్లు, డ్రైనేజీ సిస్టం సుమారు 15000 కిలోమీటర్లు వున్నాయని వివరించారు. గోదావరి వరద పరిస్థితులపై స్థానిక ప్రజలకు పూర్తి అవగాహన ఉందని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి రావడం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యనమదుర్రు డ్రైన్ కు వరద నీరు చేరడంతో పంట పొలాలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని, అలాగే తాగునీటి వనరులు కూడా కలుషితం అవుతున్నాయని వివరించారు. జిల్లాలోని అన్ని అంశాలను క్షుణ?ంగా పరిశీలించి సమగ్ర నివేదికను అందజేయాలని ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో న్యూఢిల్లీ సిఐఐ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ స్వాతి సులగన, డిప్యూటీ డైరెక్టర్ జెస్సే ఎ ఇనపర్తి, జి సి ఆర్ ఎస్ కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ పాలన సాగుతోంది..!



## జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి ఎస్.సవిత

## ముఖ్యమంత్రి ఆలోచనా విధానాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి పాటుపడతాం

**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల కోసం పని చేస్తోందని.. ఆ దిశగా జిల్లా సమగ్ర అభివ ృద్ధికి ప్రజాప్రతినిధులు, రాష్ట్రంలో సమన్వయంతో క ృషి చేయాలని.. రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క ృష? చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ... గత చరిత్ర చూస్తే 2014-19 లో రాష్ట్రంలో ఎక్కువ శాతం రోడ్లు వేసిన ఘనత తెదేపా ప్రభుత్వానికి దక్కుతుందని, గత ప్రభుత్వ పాలనలో రోడ్లను పట్టించుకోలేదని చెప్పారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా.. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా క ృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వంలో జరిగిన%ఓ% అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వరా?ంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు క ృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలను సంత ృప్త స్థాయిలో ప్రజలకు అందిస్తూనే.. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ.. నష్టాలను పూడ్చుతూ.. రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించడం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందని.. జిల్లా సమగ్ర అభివ ృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివ ృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వరా?ంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివ ృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో క ృషి చేద్దామన్నారు. రాష్ట్రాభివ ృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు అందరూ జిల్లా అభివ ృద్ధిలో భాగస్వాములై... అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా క ృషి చేయాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇరువురూ సమన్వయంతో పనిచేసి పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నారు. అధికారులు విధులు సక్రమంగా నిర్వహించి జిల్లా అభివ ృద్ధికి పాటుపడాలన్నారు. పథకాల అమలు విషయంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు. జిల్లా అభివ ృద్ధిలో భాగంగా... నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో మొదటి దశ ప్రతిపాదనలతో చేపట్టిన అన్ని రకాల అభివ ృద్ధి పనులను 100% పూర్తి చేయగలిగాం అని తెలిపారు. ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా చేపడుతున్న పనులు జిల్లాలో ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సాగుతున్నాయన్నారు. గ్రామీణ నీటిసరఫరా శాఖ నుండి చేపట్టిన 1050 జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు పనులు 100% పూర్తిచేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా.. చర్యలు చేపడుతున్నాం అన్నారు. ఆర్ అండ్ బి ద్వారా... జిల్లాలోని 3108 కిలోమీటర్ల మేరా ఉన్న రహదారుల్లో ప్రభుత్వం.ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాట్ హెూల్ ఫ్రీ పనుల కోసం గుర్తించిన 110 పనులను ఈ ఫిబ్రవరి 15 లోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి.. పెండింగ్ లోవున్న అన్ని రకాల అంశాలను ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ విచారణ పూర్తి చేసిన తర్వాతే.. చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాట్సాప్ గ్రూపు



ద్వారా ఉద్యాన రైతులను ఇప్పటికే వివిధ కేతగిరీల్లో గ్రూపులుగా యాడ్ చేసి.. సలహాలు ఇవ్వడం జరుగుతోందనింజిల్లా.కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎంత మేలు చేసినా తక్కువే అని.. వారికి లాభాలు చేకూర్చేందుకు.ఉన్న ప్రతి అవకాశాన్ని జిల్లా రైతులకు సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. ఎమ్మెల్సి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో విస్తారంగా సాగులో ఉన్న ఉద్యాన పంటలైన చీనీ తోటలు ఎండుముఖం వేస్తున్నాయని.. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి ద ృష్టికి తీసుకొచ్చారు. అంతేకాకుండా.. కరువు మండలాల ప్రకటనలో జిల్లా రైతుల కు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. తెలిపారు. జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో నిరుపయోగంగా, లబ్ధిదారులకు పంపిణీ చేయ కుండా.. నిరుపయోగంగా ఉన్న టిడ్కో గ ృహ సముదా యాలను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురా వాలని.. మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడు తూ.. జిల్లాలో గత ప్రభుత్వంలో ఒంటరి మహిళ లబ్ధిదారు లుగా నమోదయిన చాలా.మంది అక్రమంగా పెన్షన్లు పొందు తున్నారని, వారికి కుటుంబ భాగస్వామి ఉన్న కూడా.. గత ప్రభుత్వ నాయకులు వారిని మభ్యపెడుతూ..

లబ్ధిదా రులుగా మార్చారని, అలాగే డీజేబుల్ పెన్షన్ విషయంలో కూడా పారదర్శకంగా వ్యవహరించేలా చర్యలు చేపట్టాలని మంత్రి ద ృష్టికి తీసుకొచ్చారు. కడప నగర పరిధిలోని పాలంపల్లెలో ఒక పశువైద్య శాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఇప్పటికే అందుకు సంబంధించిన చాలా వినతులు తనకు అందాయన్నారు. కడప నగరంలో ఎక్కడా తాగునీటి కొరత లేకుండా ప్రతిరోజు నీరు అందించేలా, నీటిని వ ృథా కాకుండా.. ప్రజల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకొచ్చారు. అలాగే దేవుని కడప రోడ్డు అసంపూర్తిగా ఆగిపోయిందని.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ రెండరును రద్దు చేయాలని కలెక్టర్ ద ృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్షినరసింహా స్వామి పారువేట సందర్భంగా వస్త్రాలు, దుప్పట్లు పంపిణి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 4,పల్లె వెలుగు** అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆళ్లగడ్డ లో పారువేట ఉత్సవం సందర్భంగా అలాగే పెద్ద సుబ్బన్న జ్ఞాపకార్థం ఆయన కుమారులు తిరుమల ఫోటో స్టూడియో అధినేతలు సుబ్బరాయుడు, చిన్న సుబ్బరాయుడు, వెంకటేష్ లు మంగళవారం సుమారు మందికి వస్త్రాలు, దుప్పట్లు పంపిణి చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వస్త్రాలు, దుప్పట్ల పంపిణి కార్యక్రమానికి ఆళ్లగడ్డ పట్టణ సి ఐ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో స్టూడియో లో వచ్చే రాబడితో కొంత సొమ్ముతో పేదలకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణి చేయడం అభినందనీయమని సుబ్బారాయుడు బ్రదర్స్ ను ఆయన అభినందించారు.

# కాపు బలిజ రుణాల కొరకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలి

**రుద్రవరం; ఫిబ్రవరి 4 పల్లె వెలుగు :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కాపు బలిజ రుణాల కొరకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము కాపు బలిజ వర్గాల వారికి కాపు కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు అవకాశం కల్పిస్తోందన్నారు. లక్ష నుండి రెండు లక్షల వరకు, రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు, మూడు లక్షల 5 లక్షల వరకు రుణాలు పొందవచ్చు అని ఎంపీడీవో తెలిపారు. అర్హత కలిగిన వారు రుణాలు పొందేందుకు కాపు కార్పొరేషన్ కాపు బలిజ ( %ాదీవీమీా%) వెబ్సైట్ నందు దరఖాస్తుల నమోదు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. లబ్ధిదారులకు 21 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాలు లోపు ఉన్నవారు అర్హులని, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు ఆధార్ కార్డు కాస్ట్ సర్టిఫికెట్ డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల ఆరవ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన వారు ఈ అవకాశం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.



# వైభవంగా రథసప్తమి వేడుకలు

**బనగానపల్లె జనవరి 4 పల్లె వెలుగు** అవుకు మండలం శివవరం గ్రామంలో అరుదైన ,అత్యంత పురాతనమైన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి . ఈ దేవస్థానం వేయి సంవత్సరాల క్రితం అప్పటి తూర్పు చాళుక్య రాజులు నిర్మించారని ప్రతీతి. ఈ దేవస్థానంలో కుడివైపున కశ్యప ప్రజాపతి ఎడమవైపున ఛాయాదేవి నడుమ శ్రీ సూర్యనారాయణ కలిసి ఉండడంతో ఈ క్షేత్రం అత్యంత ప్రసిద్ధిగాంచింది. అంతే కాకుండా

**సూర్య నమస్కార శ్లోకం ప్రకారం** బ్రహ్మస్వరూపముదయే మధ్యాహ్నేతు మహేశ్వరః , సాయం ధ్యాయేత్సదావిష?ం త్రిమూర్తిం చ దివాకరం అంటే ఉదయము బ్రహ్మగా, మధ్యాహ్నము మహేశ్వరునిగా, సాయంకాలము విష?వుగా- ఇలా మూడు కాలములందు త్రిమూర్తులుగా గోచరించే సూర్యనమస్కార శ్లోకంలో చెప్పినట్లుగా ఈ దేవాలయం నిర్మించారు.ఆలయ ప్రాంగణంలో ముందు భాగంలో అదిత్యుని ఆలయం, మధ్యన మహేశ్వరుని ఆలయం, వెనుక చెన్నకేశవాలయలు వరుసగా ఒకే ప్రాంగణంలో కొలువై ఉండటం గమనార్హం. ఆరోగ్యం భాస్కరా దిక్షేత్ అన్నట్లు రథసప్తమి రోజున శ్రీ సూర్యభగవానుని దర్శనం చేస్తే పాపకర్మలు పరిహారమై ఆయురారోగ్యాలు సంప్రాప్తిస్తాయని భక్తుల నమ్మిక. ప్రతియేటా గ్రామస్తులు కమిటీగా ఏర్పడి సూర్య జయంతి మహెూత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రథసప్తమి రోజున స్వామివారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలతో ప్రత్యేక అభిషేకాలు చేసి వివిధ పూలమాలలతో అలంకరించి అర్చన చేశారు. 6 గంటల నుంచి సామూహిక ఆదిత్య హ ృదయ పారాయణం, సామూహిక భగవద్గీత పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చెక్కభజన కార్యక్రమం భక్తులను అలరించింది. దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేసారు.



# కబ్జాలపై ఎవరినీ ఉపేక్షించం

**జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత**

**త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు అమలు**

**జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యం : మంత్రి సవిత**

కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 పల్లె వెలుగు జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాబోయే వేసవి ద ృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థికసాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్ల లో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివ ృద్ధి పనులపైనా, పలు సమస్యలపైనా చర్చించామన్నారు. శాఖల వారీగా చేపట్టిన అభివ ృద్ధి పనుల ప్రగతిపైనా సమీక్షించామన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి ద ృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందు వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. జగన్ రెడ్డి చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా పెన్షన్లను రూ.4 వేలు అందజేస్తున్నామన్నారు.



**త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు** త్వరంలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సాయం పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆశీర్వాదంతో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరొచ్చిందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్రమంతా రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఇలా రాష్ట్రమంతటా అభివ ృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**కబ్జారాయుళ్లను ఉపేక్షించం** జిల్లాలో వేల ఎకరాల్లో భూములు అన్యాక్రాంతయ్యాయని, కబ్జాలపై విచారణ సాగుతోందని, ఆక్రమణలకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. గత ప్రభుత్వ హయాంలో కడపలో కబ్జాలకు అంతేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములను కబ్జాలు చేశారన్నారు. తమ ప్రభుత్వం కబ్జాలపై కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రమంతంటా రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఈ సదస్సుల్లో వచ్చిన వినతులకు పరిష్కారాలు సైతం చూపుతున్నామన్నారు. కడప జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 12,425 వినతులు రాగా, వాటిలో 3,884 దరఖాస్తులకు పరిష్కారాలు చూపామన్నారు. మిగిలిన అర్జీలకు త్వరలో పరిష్కారాలు చూపుతామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాసనసభ్యులు ,ఎమ్మెల్సీ లు, మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# మార్చి 31 లోపు 2019 లో పెండింగ్ ఉన్న బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్.కి దరఖాస్తు చేసుకోండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 పల్లె వెలుగు 2019వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీచేసిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం-2019 నందు అనుమతి లేని , విరుద్ధముగా నిర్మించిన భవనములను క్రమబద్ధీకరణకు మార్చి 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. 2019 వ సంవత్సరంలో అర్జి సమర్పించి ఇప్పటికీ క్రమబద్ధీకరణ కాకుండా పెండింగ్ లో ఉన్న అర్జిదారులకు మార్చి 31 వ తేదీవరకు మరో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే 2020వ సంవత్సరంలో ప్రభుత్వం జారీచేసిన లేఔట్ రేగులరైజేషన్ స్కీం-2020 నందు అనుమతిలేని లేఔట్లు, ప్లాట్లు కమబద్ధీకరించుకోవడానికి మరో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. భవనాలు క్రమబద్ధీకరించుకోవడం వలన ప్రత్యేకంగా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందవలసిన అవసరము లేదని, భవిష్యత్తులో భవన నిర్మాణ ఫీజు లో మినహాయింపు ఉంటుందని, ఆస్తిపన్ను పై ఎటువంటి పెనాల్టీ ఉండదని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. ను 2007 తరువాత తిరిగి అమలులోకి తేవడం.జరిగిందని అన్నారు. లేఔట్ల, ఫ్లాట్లు క్రమబద్ధీకరించుకోవడం వలన 14శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు మినహాయింపు ఉంటుందని, పీనల్ చార్జీల నుండి మినహాయింపు ఉంటుందని, రోడ్డు మరియు యాజమాన్య హక్కులు ధ్రువీకరించబడతాయని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం పంపిణి



రుద్రవరం ఫిబ్రవరి 4 పల్లె వెలుగు రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలో అడవి పందుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2023 24 సంవత్సరంలో రుద్రవరం, పెద్ద కంబలూరు , పందిర్లపల్లె, కొండమాయపల్లి గ్రామాలలో 18 మంది రైతులు మొక్కజొన్న పంట సాగు చేశారన్నారు. ఈ పంట పై అడవి పందులు దాడి చేసి నష్టపరిచాయన్నారు. దీంతో రైతులు తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఫారెస్ట్ శాఖకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారి దరఖాస్తులను పరిశీలించిన ఫారెస్ట్ ఉన్నతాధికారులు 18 మంది రైతులకు రూ 1 లక్ష రూపాయల నష్టపరిహారాన్ని మంజూరు చేసిందన్నారు. దీంతో రైతులకు డిఎఫ్ ఓ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఖాన్, నూతల సెక్షన్ ఆఫీసర్ మక్తర్ భాష, డి వనిపెంట సెక్షన్ ఆఫీసర్ రామక ృష?, ఏరియా ఫారెస్టర్ రాణమ్మ, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుడ్డా కు రుణపడి ఉంటాం... ఇస్తే మా కమిటీ,

**ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిన ఇస్తమా కమిటీ మత పెద్దలు,**

ఆత్మకూరు ఫిబ్రవరి4 పల్లె వెలుగు , శ్రీశైలం నియోజకవర్గం కేంద్రం ఆత్మకూరులో అత్యంత భక్తిశ్రద్ధలతో నియమ నిష‘లతో నిర్వహించిన ఇస్తమా కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ముస్లింల ముంత రుణపడి ఉంటామని ఇస్తే మా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని సౌకర్యాలు కల్పించి విజయవంతం చేసేందుకు శక్తివంచన లేకుండా క ృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు, ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా ఇస్తమా ఆత్మకూరులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హమాయంలో జరగడం సంతోషకరమని అన్నారు, ఇస్తే మా అంటేనే ఎంతో ఉత్సాహాన్ని చూపించి అందరికీ దేవుళ్ళు ఒకటేనని తన వంతు సహాయం చేసేందుకు ఎమ్మెల్యే ముందుకు రావడం ముస్లింలు చేసుకున్న పుణ్యమే అని అన్నారు, ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి మంత్రి కలెక్టర్ల సమన్వే యము తో రెండు కోట్లు మంజూరు చేయించారని అన్నారు, అన్ని శాఖల అధికా రులను పురమాయించి ఇస్తే మాకు కట్టదిట్టమైన భద్రత వసతి ఏర్పాట్లను చేసి ఇసేమా కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసిన ఎమ్మెల్యే బుడ్డా ను అల్లా చల్లగా చూసి దీవిస్తారని అన్నారు, అనంతరం బుడ్డ మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఇస్తే మా కు తన వంతు సహాయం చేశానని ముస్లింలతో అన్ని వర్గాల ప్రజలకు సహకరించి ఏ కార్యక్రమం జరిగిన విజయవంతంగా ముగిసేలా చూడడం



దానికి అవసరమైన నిధులను మంజూరు చేయించడం తన బాధ్యత అని అన్నారు, ఇస్తే మాకు సహకరించిన కలెక్టర్, ఎస్పీ,ఇతర అధికారులకు ముస్లింల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇస్తే మా కమిటీ షాబుద్దీన్, నూర్ బేగ్ ,శాలి పైల్వాన్ జాకీర్, గౌస్ లాజం, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,

## శ్రీ లక్షినరసింహా స్వామి పారువేట సందర్భంగా వస్త్రాలు, దుప్పట్లు పంపిణి



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 4, పల్లె వెలుగు అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆళ్లగడ్డ లో పారువేట ఉత్సవం సందఠరేగా అలాగే పెద్ద సుబ్బన్న జ్ఞాపకార్థం ఆయన కుమారులు తిరుమల ఫోటో స్టూడియో అధినేతలు సుబ్బరాయుడు, చిన్న సుబ్బరాయుడు, వెంకటేష్ లు మంగళవారం సుమారు మందికి వస్త్రాలు, దుప్పట్లు పంపిణి చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వస్త్రాలు, దుప్పట్ల పంపిణి కార్యక్రమానికి ఆళ్లగడ్డ పట్టణ సి ఐ చిరంజీవి ముఖ్య అతిధిగా హాజరై ఆయన చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ఫోటో స్టూడియో లో వచ్చే రాబడితో కొంత సొమ్ముతో పేదలకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణి చేయడం అభినందనీయమని సుబ్బారాయుడు బ్రదర్స్ ను ఆయన అభినందించారు.

# ఫిరోజ్ కి ఘనంగా సన్మానించిన ఇస్తేమా కమిటీ సభ్యులు



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 04 .పల్లె వెలుగు :ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆత్మకూరు పట్టణం నందు జనవరి 7,8,9 తేదీల నందు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడిన తబ్లిగ్ ఇస్తేమా సమాఖ్య విజయవంతంగా ముగిసింది. ఈ పవిత్ర కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా శాంతియుతంగా నిర్వహించడానికి చేసిన నిరంతర క ృషికి గుర్తింపుగా తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ని ఇస్తేమా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందఠరేగా ఇస్తేమా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి ఫరూక్ , శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఫిరోజ్ క ృషి వల్లే ఇస్తేమా నిర్వహణ కోసం అన్ని అవసరమైన అనుమతులు పొందడం, స్థానిక పరిపాలనా వ్యవస్థతో సమన్వయం చేయడం, పోలీస్ భద్రత, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం క ృషి చేయడం వంటి అనేక విధాలుగా సహాయం చేశారని కొనియాడారు.అంతేగాక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ ఈ మహాసభ నిర్వహణ కోసం రూ. 2 కోట్లు నిధులు కేటాయించి, అన్ని రకాల సహాయ సహకారాలు అందించారని కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సాయంతో ఇస్తేమా కార్యక్రమం మరింత వైభవంగా, భక్తిపూర్వకంగా జరిగిందని వారు తెలిపారు.ఈ సందఠరేగా ఫిరోజ్ మాట్లాడుతూ, "ఈ ఇస్తేమా కార్యక్రమం అత్యంత పవిత్రమైనది, ముస్లింల విశ్వాసాన్ని నిలబెట్టేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం మా బాధ్యత. కుల మతాలకు అతీతంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి మతపరమైన కార్యక్రమాలకు మా తరుపున పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ ఇస్తేమా కోసం ప్రభుత్వ అధికారులు పోలీస్ శాఖ,



స్థానిక యంత్రాంగానికి, ముస్లిం మత పెద్దలకు, భక్తులకు ఇస్తేమా కమిటీ సభ్యులకు సమన్వయం తీసుకువచ్చి ఈ ఇస్తమానం ఎటువంటి ఆటంకం కలగకుండా ఒక చిన్న తోపులాట గాని సంఘటన జరగకుండా విజయవంతం కావడంలో సహకరించినందుకు రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ కి, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ మత పెద్దలు, ఇస్తేమా కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పెచ్చెరువు గూడెం ను సందర్శించిన అధికారులు,

**చెంచుల సమస్యలపై సమావేశమైన అధికారులు,**

**శివరాత్రి పాదయాత్రలకు త్రాగునీటి వసతుల కల్పన,**





ఆత్మకూరు ఫిబ్రవరి 4 పల్లె వెలుగు నల్లమల అడవి ప్రాంతంలో జీవనం సాగిస్తున్న చెంచుల స్థితిగతులు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించేందుకు డిఎల్ డి ఓ, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రత్న రాధికలు, పెచ్చెరువు గూడాన్ని సందర్శించారు, మంగళవారం పే చ్చెరువు గూడెంలో చేరుకున్న అధికారులు చెంచులతో సమావేశం అయ్యారు, రేషన్ కార్డులు ఎంతమందికి ఉన్నాయి, రేషన్ అందుతుందా లేదా, ఎన్టీఆర్ పింఛన్లు అందుతున్నాయా లేదా, అందరికీ ఉన్నాయి, లేవా లేనివారు దరఖాస్తు చేసుకోవాలని చెంచులకు వివరించారు, ఈ సందఠరేగా వారు డి ఎల్ డి ఓ, ఎంపీడీవో, తాహసిల్దారులు మాట్లాడుతూ, నాగరిక ప్రపంచానికి దూరంగా అడవి ప్రాంతంలో జీవనం సాగిస్తున్న పెచ్చెరువు చెంచులకు ఎలాంటి ఇబ్బంది లేకుం డా అన్ని వసతులు కల్పించేందుకు సందర్శించడం జరిగిందన్నారు, రేషన్ కార్డులు పింఛన్లు లేని వారికి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు, రానున్న శివరాత్రిని పురస్కరించుకొని శ్రీశై లానికి పాదయాత్రగా వెళ్లే భక్తులకు నీటి వసతులు కల్పించేందుకు బోరింగులను రిపేరు చేయిం చడం జరిగిందన్నారు, వీరి వెంట ఈవో,ఏవో, ఉమ్మ ర్ బాలు నాయక్, తదితరులు ఉన్నారు

## మాలల యుద్ధ గర్జన సభ విజయవంతం చేద్దాం :మాల మహానాడు జేఏసీ



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 4.పల్లె వెలుగు మాలల యుద్ధ గర్జన విజయవంతం చేద్దామని ఆళ్లగడ్డ నియోజకవర్గం మాల మహానాడు జేఏసీ సభ్యులు తెలిపారు మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశంలో జెఎసి సభ్యులు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 23 కర్నూల్ లో జరిగే భారీ మాలల యుద్ధ గర్జన సభను విజయవంతం చేద్దామని అందుకు మాలలు అందరూ దండయాత్రగా కదలి రావాలని వారు అన్నారు ప్రతి గ్రామ ఊరు వాడ లలో ఉన్న మాలలు అందరూ కలిసికట్టుగా ఐక్యతతో రావాలని రిజర్వేషన్ కు సంబంధించిన కొందరు చేస్తున్న అపద్ధపు మాటలను మాలలందరు ఎత్తిచూపాలని మన సత్తా ఏమిటో తెలపాలని వారన్నారు ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి వెళ్లి మాలలకు జరగబోయే అన్యాయాన్ని తెలియజేస్తామని వారన్నారు మాలలందరు మేలుకోవాలి అన్నారు ఈ సందఠరేగా ఫిబ్రవరి 23 జరగబోయే మాలల యుద్ధ గర్జన సభ కరపత్రాన్ని జేఏసీ సభ్యులు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కడియం సాంబశివుడు పరదేశి రోజు అక్క సాత్రి రాజు, దశమి ప్రసాదు కోవెల ప్రసాదు లక్కు రవి కాలేబు గిద్ద విజయభాస్కర్ రామోజీ మాదం చెన్నయ్య డాక్టర్ వెస్లీ అట్లూరి మనోహర్ స్వామి దాసు ,గాలిపోతుల వెంకటేశ్వర్లు, మాదం శీను, ధారా శీను, గద్ద బాబు నారాయణ పాల్గొన్నారు

## రథసప్తమి పర్వదినాన చల్మెడ తిరుమలయ్య స్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమలయ్య స్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలను సమర్పించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

పల్లె వెలుగు మెదక్ ఫిబ్రవరి 04: బ్యూరో రథసప్తమి పర్వదినం పురస్కరించుకొని నిజాంపేట. మండలం,చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం,శ్రీ, తిరుమలయ్య స్వామి, బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు, రథసప్తమి పర్వదినాన మంగళవారం,మెదక్ జిల్లా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుమల నాధుడికి పట్టు వస్త్రాలు సమర్పించారు,ఈ, సందఠరేగా ఆయన మాట్లాడుతూ తిరుమల స్వామి ఆలయానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆలయ అభివ ృద్ధికి తోడ్పడతానని ఆయన అన్నారు. ఆ.. స్వామివారి క ృపతో నియోజవర్గ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి,వారిని వేడుకున్నామన్నారు. అనంతరం జాతలో ఏర్పాటు చేసిన కళాకారుల న ృత్య ప్రదర్శన సందర్శించి తిరుమల స్వామి దేవస్థానం ఆడియో సిడిని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి రవికుమార్, ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,రాజిరెడ్డి,తుమ్మల రమేష్, ఎల్లాగౌడ్,కాకి రాజయ్య,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,అమర సేనా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షుడు, నసీరుద్దీన్, పంజా మహేందర్, సుప్రభాత రావు, లింగం గౌడ్,రామచంద్ర గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,మసూద్ అలీ,మోహన్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్,లక్ష్మణ్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## అగ్ని ప్రమాదం రెండు గడ్డివాములు దగ్ధం



బనగానపల్లె జనవరి 4పల్లె వెలుగు మండల పరిధిలోని మిట్టపల్లె గ్రామ శివారులోఅగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన నాగలక్ష్మ, సంకటి దస్తగిరి చెందిన పశువుల గడ్డివాము కాలిపోయింది. బనగానపల్లి ఫైర్ స్టేషన్ నుంచి ఫైర్ ఇంజన్ అగ్ని ప్రమాద స్థలానికి చేరి మంటలు ఆర్పి వేసింది. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి ప్రమాద స్థలానికి చేరుకొని పర్యవేక్షించారు. గ్రామ ప్రజలు బాల హుస్సేన్ రెడ్డి, చిన్న హుసేన్ రెడ్డి, రమణారెడ్డి, లోకేష్ రెడ్డి, చిన్న గోపాల్ రెడ్డి, లాజర్ మంటలు ఆర్పేందుకు తమ వంతు క ృషి చేశారు.

## చర్లపల్లి పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం

### తక్షణమే స్పందించి ప్రమాద స్థలాన్ని సందర్శించిన రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్



**పల్లె వెలుగు ఫిబ్రవరి 04:-** చర్లపల్లి పారిశ్రామికవాడలో సర్వోదయ సాల్వెంట్ రసాయన పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా ఎగసిపడిన మంటలు చుట్టుపక్కల పరిశ్రమలకు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పక్కనే ఉన్న మహాలక్ష్మి రబ్బర్ కంపెనీకి మంటలు అంటుకోవడంతో రసాయనాల ఘాటుతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. విషయం తెలుసుకున్న రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ తక్షణమే స్పందించి అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించడం జరిగింది. ప్రమాద స్థలంలో స్వయంగా సిబ్బందికి సూచనలు ఇస్తూ ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు చర్యలు తీసుకున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ దురెటనలో ఎక్కువ నష్టం జరగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఈ సందరరేగా పరిశ్రమలలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు ఇతర సాంకేతిక పరమైన ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం అధికారులకు స్థానికులకు తగిన సూచనలు జాగ్రత్తలు ఇచ్చారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు



**కాప్రా ఫిబ్రవరి పల్లె వెలుగు 04** మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం సమర్పించిన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.



## కేకే ఇరానీ చాయ్ హోటల్ ని ప్రారంభించిన పిట్టల నాగరాజు

**మల్కాజిగిరి పల్లె వెలుగ ఫిబ్రవరి 04: బ్యూరో** నేరేడ్ మెట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కేకే ఇరానీ చాయ్ హోటల్ ను మంగళవారం సంఘ సేవకులు, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు హోటల్ నిర్వహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా నాగరాజు మాట్లాడుతూ మనం ఎంచుకున్న వ ృత్తి లో నిరంతరం కష్టపడుతూ, చక్కటి టెస్ట్ తో కూడిన చాయ్ ను అందజేసి, వినియోగదారుల మన్ననలు పొంది, వ్యాపార రంగం లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు క్రాంతి కిరణ్, అలెక్స్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణోత్సవం...

### పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే దంపతులు...



**పాణ్యం మండలం ప్రతినిధి :- ఎస్. కొత్తూరు గ్రామం ఫిబ్రవరి 05పల్లె వెలుగు** ప్రముఖ సేవ క్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. మాఘ మాసం శుద్ధ షష్టి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జన్మదిన మును పురస్కరించుకుని, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామక ృష? వారి ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ సంద రరేగా పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే దంపతులు గౌరి చరితా రెడ్డి, గౌరి వెంకటరెడ్డి హాజరుకాగా వీరికి ఈ.వో మరియు ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ స్వామి, సురేష్ శర్మ, సుబ్బయ్య శర్మ, ఆలయ సిబ్బంది, నాయకులు మిలటరీ సుబ్బారెడ్డి, ఆలయ మర్యాదలైన పూర?కుంభంతో స్వాగతం పలికి మూలవిరాట్ విగ్రహమునకు, అభిషేకం అర్చనలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణమండపం నందు నిర్వహించిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవములు పాల్గొన్నారు వీరికి శాలువాలు శేష వస్త్రములతో ఘనంగా సన్మానించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ ప్రసాదము శేష వస్త్రములు పంపిణీ చేసి అన్న ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం సీ.ఐ. ఎస్సై మండల నాయకులు మద్దూరు జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు లో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు...

### మహిళ మెడలో నుంచి బంగారు చైన్ లాకి వెళ్లిన దొంగలు...

### దొంగల కోసం పోలీసుల వేట.

**ఆత్మకూరు ఫిబ్రవరి 04 పల్లె వెలుగు :** ఆత్మకూరు పట్టణంలోని ఇందిరానగర్ సమీపంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలోంచి 4 తులాల బంగారం పుస్తెల తాడు దొంగలు లాక్కొని వెళ్లిన వెళ్లిన ఘటన ఆత్మకూరు పట్టణంలో చోటుచేసుకుంది. తన మెడలో నుంచి దొంగలు బంగారు చైన్ లాక్కొని వెళ్తున్నప్పుడు మహిళ అరవడంతో చుట్టుపక్కల ఉన్న వారు దొంగను పట్టుకునేందుకు ప్రయ త్నించినప్పటికీ వారికి దొరకకుండా పల్సర్ బైక్ పై పారిపోయిన ఇద్దరు దొంగలు. విషయం తెలుసుకున్న పోలీసులు పరారైన చైన్ స్నాచర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎలాగైనా దొంగలను పట్టుకుని తమకు న్యాయం చేయాలని బాధిత మహిళ అన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



**కొత్తగూడెం పల్లె వెలుగు వ్యవసాయ విలేఖరి ఫిబ్రవరి 04:-** -బాబూక్యాంప్ రామాలయం నందు రాంబాబు గురుస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని కోటి గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అథిదిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు గురుస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోటి గురుస్వామిని నాగా సీతారాములు శాలువాతో సన్మానించి సత్కరించగా, గురుస్వామి శిష్య బ ృందం, భక్తమండలి బ ృందం నాగా సీతారాములుకు సన్మానం చేశారు.



## సమిష్టి కృషితోనే రాష్ట్రానికి మేలు



**పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 04:** న్యూఢిల్లీ: కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇక ముందు కూడా ఇదే పంథా కొనసాగి ద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, బీజే పీ నేతలు మంత్రి లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరరేగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమిష్టి క ృషితో విశాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ కు నిధులు తెచ్చుకోగలిగామని చెప్పారు.రాష్ట్ర అభివ ృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న క ృషిని లోకేష్ అభినందించారు. అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్ తో సహా అనే సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని లోకేష్ అన్నారు.

## డప్పు పిలుస్తుంది డప్పు పిలుస్తుంది .



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు :** ఊరూరా వాడ వాడలా లక్షల డబ్బుల వేల గొంతుల మహా ప్రదర్శన కోసం దండోరా వేయమని ఫిబ్రవరి 7న ఊరువాడ కలిసి హైదరాబాద్ రమ్మని డప్పు పిలుస్తుంది. మందక ృష? మాదిగ అన్న నాయకత్వంలో హక్కుల కోసం కొట్లాడమని డప్పు పిలుస్తుంది. మండే మాదిగల గుండె చప్పుడును భారతదేశానికే కాదు యావత్తు ప్రపంచానికి తెలిసేలా తనపై దరువు వేయమని తప్పు పిలుస్తుంది. మందక ృష? మాదిగ అన్న గారి నాయకత్వంలో 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం ఫిబ్రవరి 7న నెరవేరేలా చేయమని డప్పు పిలుస్తుంది. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో మందక ృష? మాదిగ అన్న నాయకత్వంలో ప్రపంచంలో ఎక్కడా చేయని సాంస్క ృతిక ఉద్యమం చేయమని రా కదలిరా అంటూ డబ్బు పిలుస్తుంది. ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ఫిబ్రవరి 7న దప్పుతో కలిసి హైదరాబాద్ వచ్చి లక్ష డప్పుల వేల గొంతుల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం జోసఫ్ పేరపోగు ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా సీనియర్ నాయకులు మరియు జనబాణం జిల్లా స్టాపర్.

## కంది రైతులకు మద్దతు ధరతో ఆళ్లగడ్డ లో కొనుగోలు కేంద్రం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 04,పల్లె వెలుగు :** కంది రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ లో కొనుగోలు కేంద్రం ద్వారా కనీస మద్దతు ధర క్వింటాకు 7550/- రూపాయలు తో రైతులు అమ్ముకునే విధంగా నాఫెడ్ ఆధ్వర్యంలో ఎ పి మార్కెఫెడ్ కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని నియోజకవర్గంలో 2400 మంది రైతులు 5800 ఎకరాల కంది సాగు చేశారని నియోజకవర్గం రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని మార్క్ ఫెడ్ డి ఎం పల్లె హరినాథ రెడ్డి, నాఫెడ్ ఎపి డి ఎం టి.ఎన్ శర్మ, వ్యవసాయ ఎ డి రామ్మోహన్ రెడ్డి లు తెలిపారు. మంగళ వారం ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నాఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు మైలేరి మల్లయ్య, ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ బండి నారాయణ స్వామి సూపర్వైజర్ సురేష్, ఆళ్లగడ్డ డి సి ఎం ఎస్ మేనేజర్ ప్రవీణ్, అగ్రికల్చర్ ఎ ఒ లు, కిషోర్ కుమార్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, రంగ నేతాజీ, సుధాకర్, ఎ ఇ ఒ లు శ్రీధర్, సచివాలయం వ్యవసాయ సిబ్బంది, రైతులు సివి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసుల అవగాహన



**నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 04 . ,పల్లె వెలుగు :** నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసులు వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధారణ ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై ద ృష్టి సారించారు. ఓవర్ లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.



## జగనన్న లేఔట్లను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

**కొత్తపల్లి:,పల్లె వెలుగు** మండలంలోని ఆయా గ్రామాలలో జగనన్న హౌసింగ్ కాలనీలలోని లేఔట్లలోని గ్రావెల్ రోడ్లను క్వాలటీ కంట్రోల్ ఏఈ అమర్నాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండలంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 2019-2020 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం కేటాయించి జగనన్న హౌసింగ్ కాలనీలలో జాతీయగ్రామీణ ఉపాధీ హామీ పథకం ద్వారా వేసిన గ్రావెల్ రోడ్లను పరిశీలించామన్నారు. ఎర్రమఠం, గుమ్మడాపురం, ముసలిమడుగు, గువ్వలకుంట్ల, నందికుంట గ్రామాలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలోని లేఔట్లను పరిశీలించామన్నారు. మొత్తం 13 లేఔట్లలో వేసిన గ్రావెల్ రోడ్లను కొలతల ప్రకారం వేశారా లేదా అని కొలతలు తీశామన్నారు. పరిశీలించి కొలతలు సేకరించామని, వాటి నివేధికలను జిల్లా అధికారులకు పంపిస్తామని చెప్పారు. వీరి వెంట ఏపీఓ హరిక ృష?, పీఆర్ డీఈ ధనిబాబు, ఏఈ మద్దిలేటి, హౌసింగ్ ఏఈ పాండు నాయక్, ఎన్ఆర్ఆజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com